RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 361 ఆదివారం 23-11-2025 పేజీలు : 8

## రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని రూ.4,500 కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు: హరీశ్ రావు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల విలువైన 9,298 ఎకరాల భూమిని రూ.4,500 కోట్లకు విక్రయించాలని చూస్తున్నారని, దీని ద్వారా రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని, కానీ వాస్తవానికి ఆ భూమి 9,298 ఎకరాలుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రికి సవాల్ విసిరారు. పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఆజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు అధికంగా వసూలు చేయాలని చట్టం చేశామని తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే భూములను అప్పగించాలని చూస్తోందని అన్నారు.

## అందుకే ఇచ్చిన హామీలలో జాప్యం జరుగుతోంది: జూపల్లి కృష్ణారావు



2లో

- కేసీఆర్ చేసిన మితిమీరిన అప్పుల వల్లే హామీల అమలులో జాప్యం అవుతోందన్న మంత్రి
- సంక్షేమ పథకాలకు అవుతున్న ఖర్చు కంటే, కడుతున్న వడ్డీనే ఎక్కువగా ఉందని వెల్లడి
- తాము ఇచ్చే చీరలు ఇందిరాగాంధీ కట్టిన వాటిలాగే ఉన్నాయని వెల్లడి

## భారత్‌లో వరుస పేలుళ్లకు జైషే ప్లాన్.. విచారణలో విస్తుపోయే నిజాలు



2లో

- ఢిల్లీ పేలుడు కేసులో దేశవ్యాప్త కుట్ర బట్టబయలు
- రెండేళ్లుగా పేలుడు పదార్థాలు సేకరించిన డాక్టర్ ముజమ్మిల్
- రూ.26 లక్షల సొంత నిధులతోనే విధ్వంసానికి ప్లాన్
- తుర్కియేకి వెళ్లిన ముష్కరులు.. బయటపడ్డ విదేశీ లింకులు

## రైతులకు అన్యాయం జరగనివ్వం.. సీఆర్డీఏ మీటింగ్‌లో మంత్రి నారాయణ



2లో

- సీఆర్డీఏ కార్యాలయంలో ఈరోజు సమావేశమైన త్రిసభ్య కమిటీ
- రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు
- రైతులు లేవనెత్తిన అంశాలపై చర్చ



## ట్రంప్ శాంతి ప్రణాళికకు పుతిన్ గ్రీన్ సిగ్నల్...

## ఉక్రెయిన్‌కు హెచ్చరిక!

- ట్రంప్ శాంతి ప్రణాళికకు ఆమోదం తెలిపిన పుతిన్
- ఇదే తుది పరిష్కారానికి ఆధారం కావచ్చని వ్యాఖ్య
- ప్రతిపాదనను తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- ఆత్మగౌరవం, అమెరికా మద్దతు మధ్య నలిగిపోతున్న ఉక్రెయిన్
- నిర్ణయం తీసుకోవడానికి ఉక్రెయిన్‌కు గురువారం వరకు గడువు

**రష్యా :** రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 28-అంశాల శాంతి ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. 2022 నుంచి కొనసాగుతున్న ఈ భీకర యుద్ధానికి ఒక తుది పరిష్కారం కనుగొనడానికి ఈ ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకోవచ్చని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు. టెలివిజన్‌లో చేసిన ప్రసంగంలో పుతిన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికా నుంచి తమకు ప్రతిపాదన అందిన విషయాన్ని ధ్రువీకరించారు. “తుది శాంతియుత పరిష్కారానికి దీనిని ఆధారంగా ఉపయోగించుకోవచ్చని నేను నమ్ముతున్నాను” అని పుతిన్ పేర్కొన్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో జరిగిన చర్చల సందర్భంగా అమెరికా వైపు నుంచి కొన్ని సర్దుబాట్లు, సౌలభ్యం చూపాలని కోరినట్లు పుతిన్ తెలిపారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నప్పటికీ రష్యా ఈ ప్రతిపాదనకు అంగీకరించిందని ఆయన వివరించారు. అదే సమయంలో ఈ ప్రతిపాదనను ఉక్రెయిన్ తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పుతిన్ హెచ్చరించారు. “ఒక వేళకీవ్ అధ్యక్షుడుజెలెన్స్కీఈ ప్రతిపాదనను

మిగతా 2లో

# ప్రపంచ అభివృద్ధి పారామితులపై

# పునరాలోచన అవసరం

- ప్రధాని మోదీ - జీ20 సమావేశాల్లో ప్రధాని మోదీ
- మూడు కీలక ప్రతిపాదలను గురించి వివరించిన మోదీ

ప్రపంచ అభివృద్ధి పారామితులపై పునరాలోచన అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని మోదీ ముఖ్యంగా మూడు చొరవలను ప్రతిపాదించారు. డ్రగ్స్ మూలాలను కట్టడి చేయడానికి, అంతర్జాతీయ ఆరోగ్య ప్రతిస్పందన బృందం, గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు జీ20 లోని సభ్య దేశాలు చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు.



**ఢిల్లీ :** ‘ప్రస్తుత సమయంలో మన అభివృద్ధి పారామితులను పునఃసమీక్షించాలి. సమ్మిత, స్థిరమైన వృద్ధిపై దృష్టి పెట్టాలి. సమగ్ర మానవతావాదం వంటి భారతీయ సాంప్రదాయ విలువలు సుస్థిర అభివృద్ధికి మార్గం చూపుతాయి. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడం ఆందోళనకరం. డ్రగ్ రాకెట్లు, ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థల సంబంధాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జీ20 ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తుంది. ఈ మాదక ద్రవ్య- ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చాలి’ అని ప్రధాని మోదీ తెలిపారు.

**గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు పిలుపు :** గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు ప్రధాని మోదీ ప్రతిపాందించారు. మనందరి సమిష్టి జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంప్రదాయ జ్ఞానం, పర్యావరణ అనుకూల జీవన విధానాలు, మానవ సమాజాన్ని బలపరిచే పద్ధతులను భద్రపరచడానికి ఈ నాలెడ్జ్ రిపోజిటరీని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచానికి సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి అవసరమని మోదీ ఉద్ఘాటించారు. అంతర్జాతీయ ఆరోగ్య ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేస్తే మహమ్మారులను మరింత సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. అందుకోసం జీ20 సభ్య దేశాల్లోని వైద్య నిపుణులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితికి వెంటనే ప్రతిస్పందించగల గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్ అవసరమని అన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ ఎల్లప్పుడూ ఆఫ్రికాకు మద్దతుగానే ఉందని

మిగతా 2లో



## ప్రభుత్వాసుపత్రుల్లో

## వైద్యుల నిర్లక్ష్యం

- 8 నెలల గర్భిణి మృతిపై సీఎం ఆగ్రహం

- కాకినాడ, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
- కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
- కాకినాడలో ఇంజెక్షన్ వికటించి 8 నెలల గర్భిణి మృతి
- రాజమండ్రిలో రోగికి గడువు ముగిసిన మందుల పంపిణీ
- బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు చంద్రబాబు ఆదేశం
- ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని అధికారులకు హెచ్చరిక

2

## విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి మానవసేవలో

## కోట్లాది మంది భక్తులు: రాష్ట్రపతి

- పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- ఘనంగా స్వాగతం పలికిన సీఎం
- సత్యసాయి సేవలు చిరస్మరణీయం: రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము
- బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు
- మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు
- ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం





**అమరావతి :** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ,య్యావుల కేశవ్, కందుల దుర్గేష్ ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ముర్ము నేరుగా ప్రశాంతి నిలయానికి వెళ్లారు. కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. సత్యసాయి వందేళ్ల వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. ‘విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు

మిగతా 2లో



## కాకిలెక్కల డొల్లతనంపై.. సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి : కేటీఆర్

**హైదరాబాద్ :** అప్పులపై తప్పుడు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ముఖ్యంగా గత ప్రభుత్వం చేసిన

మిగతా 2లో

## ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు సహా 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

- డీజీపీ ఎదుట లొంగిపోయిన 37మంది మావోయిస్టులు
- వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు
- మిగతా వాళ్లు కూడా త్వరగా లొంగిపోవాలని సూచించిన డీజీపీ
- లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలు అప్పగించినట్లు తెలిపిన డీజీపీ



2

# ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యం

**అమరావతి :** ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఘటనలు చర్చనీయాంశంగా మారాయి. కాకినాడ, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల్లో నిర్లక్ష్యంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చూపిన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు. కాకినాడ జీజీహెచ్‌లో మృతి చెందిన గర్భిణి కుటుంబానికి సాయం అందించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు తెలిపారు. కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగిన ఘటనలో, తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి అక్టోబర్ 2025 తేదీకి గడువు ముగిసిన మందులను నవంబర్ 8న అక్కడ ఆసుపత్రి వర్గాలు ఇచ్చాయి. వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు ఘటనలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 నెలల గర్భిణి మల్లేశ్వరికి కొన్ని మెడిసిన్లు పడవనీ, అలెర్జీ ఉందనీ, వీటితోపాటు హైపర్ టెన్షన్, డయాబెటిస్ కూడా ఉన్నాయని కేస్ షీట్‌లో నమోదు చేసి ఉన్నట్లు తెలుస్తుంది. వాటిని పరిగణనలోకి తీసుకోకుండా కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నవంబర్ 20న మధ్యాహ్నం పీజీ విద్యార్థిని గర్భిణికి అలెర్జీ ఉన్న ఇంజెక్షన్‌ను ఇచ్చారు. దీనివల్ల పేషెంట్‌కు వెంటనే ఫిట్స్, అనంతరం కార్డియాక్ అరెస్ట్ అయ్యింది. ఈ క్రమంలో ఆమె రాత్రి 10 గంటల సమయంలో మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణా లోపం కూడా దీనికి కారణమని కారణమని తేలింది. ఇదిలా ఉండగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి అక్కడి వైద్య సిబ్బంది అక్టోబర్ 2025 నాటికి గడువు ముగిసిన మందులు నవంబర్ 8న ఇచ్చారు. వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు సంఘటనలు వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని పలువురు ధ్వజమెత్తుతున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి మానవసేవలో కోట్లాది మంది భక్తులు: రాష్ట్రపతి

మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను' – రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో సీఎం ప్రసంగం : సత్యసాయి బాబా తన సందేశాలతో చాలామందిలో పరివర్తన తెచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పుట్టపర్తిలో శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సమస్య లేకుండా బాబా అనేక ప్రాజెక్టులు నెలకొల్పారని ఆయన గుర్తు చేశారు. విరాళాల రూపంలో వచ్చిన నిధులను ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించారన్నారు. అనేక గ్రామాల్లో లక్షల మందికి తాగునీరు అందించారని ముఖ్యమంత్రి వివరించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని కొనియాడారు. సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారని, భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించిందని దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. ముర్ముకు వీడ్కోలు పలికిన అనంతరం : సత్యసాయిబాబా మహా సమాధి దర్శనం, సహా ప్రసంగం అనంతరం రాష్ట్రపతి ముర్ముకు సీఎం, మంత్రులు వీడ్కోలు పలకారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతం పలికారు. సాయంత్రం శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతితో కలిసి హాజరుకానున్నారు. రాత్రికి పుట్టపర్తిలోనే బస చేయనున్నారు. రేపు (ఆదివారం) ఉదయం శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "'లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు.

ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న హార్ట్ ఫెయిల్యూర్స్..

– ఈ లక్షణాలను గమనిస్తే ముందుగానే అడ్డుకోవచ్చు..



ప్రస్తుతం చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. గుండె జబ్బుల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో చాలా మందికి హార్ట్ ఎటాక్ వస్తుంటుంది. రక్త నాళాల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే రక్త సరఫరాకు ఆటంకం కలిగి అప్పుడు హార్ట్ ఎటాక్ వస్తుంది. అయితే ప్రస్తుతం చాలా మందికి హార్ట్ ఫెయిల్యూర్ అవుతోంది. దీంతో ఉన్న చోటనే కుప్పకూలి పడిపోతున్నారు. వెంటనే ప్రాణాలను విడుస్తున్నారు. హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించే సమయం కూడా ఉండడం లేదు. ఈ క్రమంలోనే హార్ట్ ఫెయిల్యూర్ అనేది ప్రస్తుతం చాలా మందిని ఆందోళనకు గురి చేస్తోంది. రక్త నాళాల ద్వారా రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతే అప్పుడు గుండె కండరాలపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. దీంతో గుండె కండరాలు బలహీనంగా మారుతాయి. ఇది హార్ట్ ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. దీని వల్ల మనిషి ఉన్న చోటనే కుప్పకూలి ఆకస్మికంగా చనిపోతాడు. అయితే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు మన శరీరం మనకు పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది.

**శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు..** హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు శరీరంలో అనేక మార్పులు వస్తాయి. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తుంది. తరచూ ఈ సమస్య బారిన పడుతుంటారు. ఈ లక్షణం గనక ఉందంటే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుంది. కనుక ఈ సమస్య ఉన్నవారు వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అవసరం అయితే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో హార్ట్ ఫెయిల్యూర్ అవకుండా ముందుగానే ప్రాణాలను రక్షించుకో వచ్చు. ఇక హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు తరచూ దగ్గు వస్తుంది. ఊపిరితిత్తుల్లో ద్రవాలు అధికంగా చేరడం వల్ల ఇలా జరుగుతుంది. దగ్గినప్పుడు కొందరికి రక్తం కూడా పడుతుంది. ఇలాంటి లక్షణం ఉన్నా వెంటనే జాగ్రత్త పడాలి. డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.

**తీవ్రమైన అలసట, నీరసం..** హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. తరచూ ఈ సమస్యలు వస్తుంటాయి. చిన్న పనిచేసినా అలసి పోతుంటారు. బాగా నీరసంగా అనిపిస్తుంది. గుండె రక్తాన్ని పంప్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తుంది. గుండె కండరాలపై ఒత్తిడి కూడా పడుతుంది. అందుకనే నీరసం, అలసట విపరీతంగా ఉంటాయి. అలాగే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు కొందరికి కాలి మడమల్లో వాపులు కనిపిస్తాయి. శరీరంలో ద్రవాలు అధికంగా చేరడం వల్ల ఇలా జరుగుతు ంది. కిడ్నీలపై భారం పడి కిడ్నీలు సరిగ్గా పనిచేయక పోయినా ద్రవాలు ఇలా అధికంగా చేరతాయి. అయితే హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కూడా ఇలా జరుగుతుంది. కనుక ఈ విషయంలోనూ నిర్లక్ష్యం చేయకూడదు.

**సడెన్‌గా బరువు పెరగడం..** హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కొందరు అకస్మాత్తుగా ఉన్నట్లుండి సడెన్‌గా బరువు పెరుగుతారు. అలాగే ఎల్లప్పుడూ గుండె దడగా ఉంటుంది. గుండె అసాధారణ రీతితో కొట్టుకుంటుంది. హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కొందరికి జీర్ణాశయం, పేగుల్లో ద్రవాలు ఎక్కువగా చేరతాయి.

## భారత్‌లో వరుస పేలుళ్లకు జైషే ప్లాన్..
# విచారణలో విస్తుపోయే నిజాలు

దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన పేలుడు కేసుకు సంబంధించి దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇది కేవలం ఒక్క నగరానికి పరిమితమైన దాడి కాదని, దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సిరియల్ పేలుళ్లకు జైషే మహ్మద్‌తో సంబంధమున్న ఓ వైట్ కాలర్ ఉగ్రవాద ముఠా భారీ కుట్ర పన్నినట్లు తేలింది. ఈ కుట్రకు 2023లోనే బీజం పడిందని నిందితుల్లో ఒకరు విచారణలో అంగీకరించినట్లు ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది.

ఈ నెల 10న ఎర్రకోట సమీపంలో ఓ కారులో జరిగిన పేలుడులో 13 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే, ఇది ఉగ్రవాదులు భయంతో ముందుగానే పేల్చేయడం వల్ల జరిగిందని, అసలు ప్రణాళిక మరింత పెద్దదని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఆత్మాహుతి బాంబర్ ఉమర్ మహ్మద్ సహచరుడైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) విచారించగా కీలక వివరాలు వెల్లడయ్యాయి. రెండేళ్లుగా పేలుడు పదార్థాలు, రిమోట్లు, ఇతర సామగ్రిని సేకరిస్తున్నట్లు ముజమ్మిల్ ఒప్పుకున్నాడు.

ఈ కుట్ర కోసం హర్యానాలోని గురుగ్రామ్, నుహ్ ప్రాంతాల నుంచి రూ.3 లక్షలతో 26 క్వింటాళ్ల ఎన్‌పీకే ఎరువులు, అమ్మోనియం నైట్రేట్ కొనుగోలు చేశాడు. ఫరీదాబాద్‌లోని మార్కెట్ల నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలు సమకూర్చుకున్నాడు. రసాయనాలను నిల్వ చేసేందుకు ఓ డీప్ ఫ్రీజర్‌ను కూడా కొనుగోలు చేసినట్లు తేలింది. ఈ కుట్ర కోసం ముఠా సభ్యులు సొంతంగా రూ.26 లక్షలు సమకూర్చుకోవడం గమనార్హం.

విచారణలో తుర్కియే, పాకిస్థాన్‌తో ఉన్న సంబంధాలు కూడా బయటపడ్డాయి. ముజమ్మిల్, ఆదిల్, ముజఫర్ అనే ముగ్గురు నిందితులు తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ సభ్యుడి ఆదేశాలతో తుర్కియేకి వెళ్లినట్లు అంగీకరించారు. దర్యాప్తు కొనసాగే కొద్దీ ఈ ఉగ్ర ముఠా వెనుక ఉన్న మరిన్ని దేశీయ, విదేశీ శక్తుల గుట్టు రట్టయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# కాకిలెక్కల డొల్లతనంపై.. సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి : కేటీఆర్

అప్పులపై పదేపదే చెబుతున్న 'కాకి లెక్కల' డొల్లతనం కాగ్ నివేదిక ద్వారా మరోసారి పూర్తిగా బట్టబయలైందని కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాగ్ అక్టోబర్ నెలలో విడుదల చేసిన లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు అప్పులు వాటికి కడుతున్న వడ్డీలను తన నివేదికలో చాలా స్పష్టంగా పేర్కొన్నదని తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పదేపదే అప్పుల కాకి లెక్కలు అన్ని మరోసారి తేలిపోయాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఆదాయం, కొత్త అప్పులు సరిపోతున్నా యంటూ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని కాగ్ తాజా లెక్కలు పూర్తిగా కొట్టిపారేశాయని ధ్వజమెత్తారు.

**చెంపదెబ్బలాంటి వాస్తవాలు కాగ్ బయటపెట్టింది..** ప్రతి నెలా రూ.6వేల నుంచి రూ.7వేలకోట్లు వడ్డీల కోసమే చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారని.. కానీ కాగ్ ఇచ్చిన తాజా నివేదిక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధాల పైన మరోసారి చెంప దెబ్బ లాంటి వాస్తవాలను బయటపెట్టింది అని విమర్శించారు. కాగ్ లెక్కల ఏప్రిల్ 2025 నుండి అక్టోబర్ 2025 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన మొత్తం వడ్డీ కేవలం రూ.16,529.88 కోట్లు అని.. అంటే నెలకు సగటున కేవలం రూ.2,361.41 కోట్లు మాత్రమేనన్నారు. కానీ, కాంగ్రెస్ నాయకులు మాత్రం పదేపదే రూ.6వేల నుంచి రూ.7వేలకోట్లు ప్రతినెల వడ్డీలు కడుతున్నామంటూ తప్పుదోవ పట్టిస్తున్నారం టూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న దానిలో సగం కూడా వడ్డీలకు వెళ్లడం లేదని.. వడ్డీల పేరుతో అబద్ధాలు చెప్పి, పాలన చేతకానితనాన్ని, తాము చేస్తున్న తప్పులను అవినీతిని అప్పుల మాటున దాచిపెడుతుందని మండిపడ్డారు కేటీఆర్. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అప్పుల ఃధ్య ఉన్న తేడాను వివరంగా స్పష్టం చేశారు.

**ఆర్థిక సంక్షోభం వైపు రాష్ట్రం..** గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రతిపైసా ద్వారా ఆస్తులను సృష్టిస్తే.. ఈ ప్రభుత్వం మాత్రం అప్పుల సునామిని సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం వైపు నడిపిస్తుందని మండిపడ్డారు. పార్లమెంట్ లెక్కల ప్రకారం.. పది సంవత్సరాల కాలంలో బీఆఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 2.80 లక్షల కోట్ల అప్పులు తీసుకువస్తే, 23 నెలల కాలంలోనే దాదాపు రెండు లక్షల 30 వేల కోట్ల అప్పులను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని మండిపడ్డారు. ం

ఆనాడు మిషన్ భగీరథ కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి మిషన్ కాకతీయ వేలకోట్ల రూపాయలతో రహదారుల నిర్మా ణం వంటి అనేక ఉత్పాదక ఆస్తులను సృష్టించి ఒదని, కానీ ఈ ప్రభుత్వం ఎలాంటి కొత్త పథకం లేకుండా నే, ఒక్క ప్రాజెక్టు ప్రారంభం కూడా చేయకుం డానే, కనీసం మౌలిక వసతుల కోసం ఒక్క ఇటుక పేర్చకు ండానే రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకువచ్చి ఏం చేసిందని ప్రశ్నించారు.

**అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో చెప్పాలి..** కాగ్ నివేదికతో వడ్డీల వాదనలో డొల్లతనం బయటపడటంతో, ఇంత భారీ మొత్తంలో చేస్తున్న అప్పులన్ని ఎవరి జేబుల్లోకి పోతున్నాయో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వడ్డీల పేరుతో పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, వాస్తవానికి ఈ అప్పులన్నింటినీ తమ అనుచరులు, మధ్యవర్తులు మరియు ఢిల్లీకి మూటలను పంపడానికే ఉపయోగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 'స్కామ్‌గ్రెస్ ఏటీఎం'గా మార్చారు. ఇన్ని రోజులు వడ్డీల కోసమే అప్పులు చేస్తున్నామని కాంగ్రెస్ వాళ్లు చెప్పుకొచ్చినా, కాగ్ నివేదికతో మరోసారి వాదనలోని డొల్లతనం బట్టబయలైనందున, ఈ అప్పులన్నీ దేని కోసం చేశారో వెంటనే ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

**రేవంత్ సర్కారుకు కేటీఆర్ డిమాండ్లు..** ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ కొన్ని ముఖ్యమైన డిమాండ్లు చేశారు. వడ్డీల లెక్కలపై పదేపదే అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. గత 23 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి తెచ్చిన రూ. 2.23 లక్షల కోట్ల అప్పులు ఏ ఏ పథకాలకు, ఏ ఏ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారో వెంటనే వివరాలు విడుదల చేయాల్సిందేనన్నారు. అదే విధంగా, గత 7 నెలలుగా వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పుల వివరాలను కూడా తక్షణమే ప్రజల ముందు ఉంచాలన్నారు.

వీటితోపాటు ఈ అంశంలో ప్రజలను ముఖ్యంగా శాసనసభను తప్పుదోవ పట్టించినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని మరోసారి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అప్పుల పేరు చెప్పి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయకుండా తప్పించుకుంటే కుదరదని, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అప్పుల కాకి లెక్కలు ప్రజలు నమ్మరని అన్నారు.

వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత జేబులు నింపుకోవడం పక్కన పెట్టి తీసుకు వస్తున్న అప్పులతో ప్రజలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర భవిష్యత్తు కోసం మౌలిక వసతుల నిర్మాణ ప్రాజెక్టులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఆహారం విషయంలో
# మధుమేహ వ్యాధిగ్రస్తులు అనేక జాగ్రత్తలు



ఆహారం విషయంలో మధుమేహ వ్యాధిగ్రస్తులు అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. ఏది తినాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచిస్తారు. ముఖ్యంగా, పండ్ల విషయంలో ఆచితూచి స్పందిస్తుంటారు. అయితే, అలాంటివారు ఎక్కువ ఫైబర్, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను ఎంచుకుంటే మంచిది. ఇవి నోటికి రుచిని అందివ్వడంతోపాటు షుగర్‌కూ చెక్ పెట్టేస్తాయి.

**బెర్రీలు:** స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్‌బెర్రీలు, బ్లాక్‌బెర్రీలు.. వీటిల్లో ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. బెర్రీల రకాన్ని బట్టి. వాటి జీఐ 28–40 మధ్యలో ఉంటుంది. తక్కువ కార్బోహైడ్రేట్లు ఉండటం వల్ల.. రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడంలో సాయపడతాయి.

**యాపిల్స్:** వీటి జీఐ 32 నుంచి 38 మాత్రమే ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయులను స్థిరంగా ఉంచడంలో ముందుంటుంది. ఆపిల్ తొక్కలో అధిక మొత్తంలో ఫైబర్ లభిస్తుంది. కాబట్టి ఆపిల్‌ను తొక్కతోసహా తినాలి.

**కివీ:** 50 కన్నా తక్కువ జీఐ కలిగిన కివీ.. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యకరమైన ఎంపిక. చక్కెర మితంగా ఉండే ఈ పండ్లలో.. విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ ఎక్కువగా లభిస్తుంది.

**అవకాడో:** తక్కువ కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో నిండిన అవకాడో జీఐ.. దాదాపు 40 వరకూ ఉంటుంది. ఇందులో గుండె ఆరోగ్యానికి భరోసా ఇచ్చే పొటాషియం, ఫోలేట్ అధికంగా లభిస్తుంది. డయాబెటిక్ డైట్‌లో చేర్చుకోవడానికి బాగుంటుంది.

**సిట్రస్ పండ్లు:** ద్రాక్ష, నారింజ లాంటి సిట్రస్ పండ్లు మధుమేహం ఉన్నవారికి మంచి ఎంపిక. వీటి జీఐ 43 వరకూ ఉంటుంది. గుండెకు మేలుచేసే యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా లభిస్తాయి.

## ప్రపంచ అభివృద్ధి పారామితులపై
# పునరాలోచన అవసరం

తెలిపారు. 2023లో దిల్లీలో జరిగిన శిఖరాగ్ర సదస్సులోనే ఆఫ్రికా సమాఖ్యకు జీ20లో శాశ్వత సభ్యత్వం లభించిందని గుర్తుచేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ ట్రైనర్స్‌ను తయారు చేసేందుకు సంయుక్తంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోదీకి నమస్కరిస్తూ, స్వాగతం పలికారు. జీ7 సదస్సులో భాగంగా ప్రధాని మోదీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. చైనా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. మోదీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో రక్షణ, అణు ఇంధనం సహా పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.

# అందుకే ఇచ్చిన హామీలలో జాప్యం జరుగుతోంది : జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన మితిమీరిన అప్పుల కారణంగానే ప్రస్తుతం తాము ఇచ్చిన హామీల అమలులో కొంత జాప్యం జరుగుతోందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు అవుతున్న ఖర్చు కంటే కేసీఆర్ చేసిన అప్పులకు చెల్లిస్తున్న వడ్డీనే ఎక్కువగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమంత్రులందరూ చేసిన అప్పుల కంటే పది రెట్లు అధికంగా కేసీఆర్ అప్పులు చేశారని ఆరోపించారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

తమ ప్రభుత్వం మహిళలకు పంపిణీ చేస్తున్న చీరలు గతంలో ఇందిరాగాంధీ కట్టిన చీరల్లాగే ఉన్నాయని ఆయన అన్నారు. నాణ్యతలో రాజీపడకుండా ప్రభుత్వం చీరలను తయారు చేయించిందని తెలిపారు. మహిళా సంఘాల్లోని మహిళలకు కూడా చీరలు అందుతాయని ఆయన చెప్పారు. కొల్లాపూర్‌లో సరైన రోడ్లు కూడా లేవని గతంలో చంద్రబాబు హేళన చేశారని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కిరణ్ కుమార్ రెడ్డిని అభ్యర్థించి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయించానని ఆయన గుర్తు చేశారు.

# ట్రంప్ శాంతి ప్రణాళికకు పుతిన్ గ్రీన్ సిగ్నల్... ఉక్రెయిన్‌కు హెచ్చరిక!

తిరస్కరిస్తే గతంలో కుపియాన్స్క్‌లో జరిగిన పరిణామాలే యుద్ధరంగంలోని ఇతర కీలక ప్రాంతాల్లోనూ పునరావృతం అవుతాయి. మొత్తం మీద ఈ పరిస్థితి మాకు ఆమోదయోగ్యమే" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ఈ శాంతి ప్రణాళిక రష్యా డిమాండ్లకు అనుకూలంగా ఉందని భావిస్తున్న ఉక్రెయిన్ తీవ్ర సందిగ్ధంలో పడింది. దీనిపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ "ఇప్పుడు ఉక్రెయిన్ ముందు చాలా కఠినమైన ఎంపిక ఉంది. ఆత్మగౌరవాన్ని వదులుకోవడమా? లేక ఒక ప్రధాన భాగస్వామి (అమెరికా) మద్దతును కోల్పోవడమా? అనేది తేల్చుకోవాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, నిజమైన, గౌరవప్రదమైన శాంతిని అందించే ప్రణాళిక కోసం తాము ఎదురుచూస్తున్నామని, ట్రంప్ బృందం ప్రయత్నాలను గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శాంతి ప్రణాళికను అంగీకరించేందుకు ఉక్రెయిన్‌కు వచ్చే గురువారం వరకు ట్రంప్ గడువు విధించారు.

# రైతులకు అన్యాయం జరగనివ్వం.. సీఆర్డీఏ మీటింగ్‌లో మంత్రి నారాయణ

ప్రభుత్వంపై విశ్వాసంతో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈమేరకు ఈ రోజు ఉదయం జరిగిన సీఆర్డీఏ సమావేశంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ల త్రిసభ్య కమిటీ సమావేశమైంది.

ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో పాటు రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చ జరిగింది. వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగదని చెప్పారు. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని చెప్పారు. రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కంఠాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసైన్డ్ భూములను అమ్ముకోకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూములకు మిగతా అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల్లో 90 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మరో 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

# ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు సహా 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

అజ్ఞాతంలో ఉన్న 37 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యుల్లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నారాయణ అలియాస్ రమేశ్, మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు సోమ్‌దా అలియాస్ ఎర్ర కూడా ఉన్నట్లు వెల్లడించారు. మిగతా వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, 9 మంది ఏరియా కమిటీ సభ్యులున్నట్లు డీజీపీ వెల్లడించారు. వారు రెండు ఏకే 47లు, 4 ఎస్ఎల్ఆర్‌లు, 303 తుపాకులు, 343 తూటాలు అప్పగించారని చెప్పారు. లొంగిపోయిన 37మంది మావోయిస్టుల్లో ఎక్కువగా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారే ఉన్నట్లు డీజీపీ తెలిపారు. పార్టీ పరమైన విభేదాలు, భద్రతాపరమైన సమస్యలు, అనారోగ్య కారణాల వల్ల మావోయిస్టులు లొంగిపోయినట్లు పేర్కొన్నారు.

## ఇతర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేయగలరు

## మడిగల కిరాయి ఎక్కడ?



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 22:**రామన్నపేట ఏరియా ఆస్పత్రి డయాలసిస్ కేంద్రాన్ని ఉస్మానియా ఆస్పత్రి కిడ్నీ సంబంధిత వైద్యులు డా.శ్రీకాంత్, డా.చరణ్ గురువారం సందర్శించారు. సెంటర్ లో మొత్తం 32 మంది చికిత్స పొందుతున్నారు. సూపరింటెండెంట్ చిన్ననాయక్ పర్యవేక్షణలో రోగులను పరీక్షించి వారు తగు సూచనలు చేశారు. డయాలసిస్ క్లస్టర్ మేనేజర్ అబ్దుల్ రెహమాన్, ఇన్ ఛార్జి పి.మణిశంకర్ ఉన్నారు. అయితే ఈ సమాచారాన్ని, ఆస్పత్రికి సంబంధించిన ఇతర విషయాలు, సమాచారాన్ని సూపరింటెండెంట్ చిన్ననాయక్ మీడియాకు తెలపకపోవడంజిల్లా అధికారి స్థానిక అధికారి అతనే కావున పూర్తిస్థాయిలో ఎక్కడ న్యాయం చేస్తలేదు కనీసం హాస్పటల్ మడిగల ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా వసూలు చేయడంలో విఫలం అవుతున్నారని సుమారు 70 నుంచి 80 లక్షల రూపాయలు వసూలు చేయడంలో విఫలం అయ్యారు అనిరామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధికి ఆటంకంగా మారినాడని ఇతర ప్రాంతాలకు ట్రాన్సర్ చేయాలని స్థానిక ప్రజలు, రిపోర్టర్లు కోరుతూ ఉన్నారు.

## పదివేల ఆర్థిక సహాయం అందించిన

## కందిమల్ల గోపాల్ రెడ్డికందిమల్ల యువసేన

## వ్యవసాపక అద్యక్షులుకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



రామన్నపేట నవంబర్ 22రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందినముత్యాల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి 10000 రూపాయల ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ
ప్రధాన కార్యదర్శి పెరమండ్ల నవీన్ మాజీ ఉపసర్పంచ్ చల్ల సత్య ప్రకాష్ మాజీ వార్డ్ మెంబర్ నోముల ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల పర్వతాలు యువజన నాయకులు నోముల విష్ణు ముత్యాల శివ నోముల స్వామి నోముల యాదగిరి ముత్యాల సాయిలు పబ్బు ఉషన్ చిప్పలపల్లి ముత్తయ్య నోముల ప్రతాప్ నోముల మురళి చిప్పలపల్లి కిష్టయ్య పుట్నాల భద్రయ్య
లింగయ్య కుటుంబ సభ్యులు ముత్యాల పర్వతాలు ముత్యాల మీనయ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యలు

## వెంటనే పరిష్కరించాలి



వరంగల్ జిల్లా టీఎన్జిఓ యూనియన్ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు జేపీసీ చైర్మెన్ గజ్జెల రాంకిషన్ అధ్యక్షతన అలంకార్ జంక్షన్లోని టిఎన్జిఓ భవనంలో నిర్వహించారు.ఇట్టి సమావేశానికి వరంగల్ జిల్లా లోని అన్నీ శాఖల ఉద్యోగులు,తాలుకా యూనిట్ల బాధ్యులు వివిధ శాఖల ఫోరం బాధ్యులు తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగులు పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల గురించి చర్చించారు.రాష్ట్రంలో,జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని పి ఆర్సిని వెంటనే ప్రకటించాలని,సి పిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లను వెంటనే ప్రకటించాలని,నగదు రహిత చికిత్స లను అందించాలని తీర్మానించారు.అదేవిధంగా జిల్లాలోని అందరూ ప్రభుత్వ ఉద్యోగులు టీ ఎన్జీఎస్ సభ్యత్వము తీసుకోవాలని తద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సేవ చేసేవారని కావున ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ పెద్దలు సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు.అదేవిధంగా ఈనెల 28న నిర్వహించే టి ఎన్జీవోస్ కేంద్ర సంగం ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల సాధన సభను సభకు ఉమ్మడి జిల్లాలోని అందరూ ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు గెజిటెడ్ అధికారులు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ హాజరై సభను విజయవంతము చేయాలని కోరారు.ఈ సమావేశంలో టీఎన్జీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ గజ్జల రామ కిషన్,కార్యదర్శి గాజే వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,హనుమకొండ జిల్లా టిఎన్జిఓస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్,గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్,అసోసియేట్ ప్రెసిడెంట్ లక్ష్మీప్రసాద్,సహ అధ్యక్షులు హేమానాయక్,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాంబయ్య,కార్యదర్శి భాను,పెన్షనర్ల సంఘ బాధ్యతలు ధర్మరాజు,జోగిరెడ్డి అంగన్వాడీ టీచర్ల జిల్లా అధ్యక్షురాలు మేక అనిత కుమారిజిల్లా ఉపాధ్యక్షులు దుర్గారావు, రాజు,వంశీధర్ బాబు,సంయుక్త కార్యదర్శి నాగేశ్వరరావు,సతీష్,రజనీకాంత్గంగాధర్,చిరంజీవి,గణేష్ మెడికల్ ఫోరం అధ్యక్షులు నాగిరెడ్డి,వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్,సురేష్ రెడ్డి,దేవేందర్,శ్రీనివాస్,శరత్,వివిధ ఫోరమ్ ల బాధ్యులు అనిల్,జోసఫ్,వినోద్,పృధ్వి తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర ఉప అధ్యక్షురాలు మనీలా,జిల్లా ఉపాధ్యక్షులు, విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

### బాల్య వివాహాలను నిర్మూలించాలి

### సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి



తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 22బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు.బాల్య వివాహాల నిర్మూల చట్టంలో భాగంగా శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బాల్య వివాహాలు నిర్మూలన నినాదాలు, బేటీ బచావో బేటీ పఢావో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం చట్టవిరుద్ధమని,బాల్యవివాహాలు చేసి బాలికల బంగారు భవిష్యత్తును నాశనం చేయొద్దని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ కమలాదేవి,మండల వైద్యాధికారి డాక్టర్ నందనాదేవి, వైద్యులు డాక్టర్ మీరాజ్, డాక్టర్ మానస,లయన్స్ క్లబ్ సేవా తరుణి ప్రెసిడెంట్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి,లయన్ వి.శారద,అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీదేవి, గౌస్య, సునీత, శోభ,నాగమణి,ఆంగన్వాడీ టీచర్లు, మండల లీగల్ సర్విస్ సభ్యులు,ఆరోగ్య,పోలీస్ సిబ్బంది, ఆశ వర్కర్లు,ఏసిపియు, సఖి సభ్యులు, కళాశాల యాజమాన్యం, విధ్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి





### తొర్రూర్ పిఎసిఎస్ చైర్మన్

### కాకిరాల హరి ప్రసాదరావు

**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 22**తొర్రూర్ సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు అన్నారు. శనివారం కోర్టు తీర్పు అనంతరం బాధ్యతలు స్వీకరించి ఆయన మాట్లాడుతూ.తొర్రూర్ సహకార సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని గతంలో సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు సొసైటీలో రెండు కుర్చీలు తప్ప ఏమీ లేకుండా ఉన్న సొసైటీని నేడు నూతన బిల్డింగ్ తో పాటు గోదాం మరియు వ్యాపార కోసం ఫర్టిలైజర్ షాపును నిర్వహిస్తూ రైతులకు రెండు కొనుగోలు సెంటర్లు ఉన్న సొసైటీకి నేడు 25 కొనుగోలు సెంటర్లు ఉండే విధంగా కృషిచేసి రైతులకు ఎలాంటి లాభం లేకుండా యూరియా బస్తాలు 266 రూపాయలకే యూరియా బస్టాండ్ అందిస్తూ రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు అన్నారు. తొర్రూర్ సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సొసైటీ చైర్మన్ హరి ప్రసాదరావును డైరెక్టర్లు శాలువాతో సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో సీఈఓ వెలుగు మురళి, డైరెక్టర్లు జనార్దన్ రాజు, టికు నాయక్, మెరుగు ప్రకాష్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వరం ఆరోగ్యశ్రీ





### తొర్రూర్ సాయి మల్టీ హాస్పిటల్లో 1000 ఉచిత ఆపరేషన్లు పూర్తి

### డాక్టర్ పి శ్రీనివాస్ ఎం ఎస్ ఆర్థోపెడిక్ సర్జన్

**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 22**పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు ఉచితంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకం ద్వారా,తొర్రూర్ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గొప్ప మైలురాయిని చేరుకుంది.ఈ ఆసుపత్రిలో ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కింద 1000 ఆపరేషన్లు ఎటువంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా పూర్తి చేసినట్లు డాక్టర్ పి శ్రీనివాస్ ఎం ఎస్ ఆర్థోపెడిక్ సర్జన్ తెలిపారు.శనివారం ఈ అరుదైన ఘనతను పురస్కరించుకుని ఆసుపత్రిలో ప్రత్యేకంగా కేక్ కట్ చేసి వేడుకను నిర్వహించారు.ఈ సందర్భంగా డా. పి. శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద ప్రజలు అధిక ఖర్చుల భారం లేకుండా మెరుగైన వైద్యం పొందాలనే ప్రభుత్వ సంకల్పాన్ని సాయి మల్టీ హాస్పిటల్ నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్తోందన్నారు.సాయి మల్టీ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా అందిస్తున్న ఆర్థోపెడిక్ సర్జరీలు న్యూరో మరియు న్యూరో సర్జరీలు డయాలసిస్ సేవలు ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రత కోసం అందిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి.తొర్రూరు డివిజన్ తో పాటు జనగామ, సూర్యాపేట, వరంగల్ రూరల్ జిల్లాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, వైద్యులు డా. కార్తీక్ శర్మ, డా. బిక్షపతి, ఆసుపత్రి ఓటీ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) సత్తా చాటాలి...

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి

### భూక్యా వీరభద్రం





**తొలి అక్షరం ఏన్కూర్ 22 నవంబర్**గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేసి సిపిఐ(ఎం) సత్తాను చాటాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం వైరా బోడేపూడి భవన్లో జరిగిన సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ(ఎం) ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థలకు కావాల్సిన అధికారాలు, నిధులు, విధులను ప్రభుత్వాలు సంపూర్ణంగా కేటాయించకపోవడం వలన పంచాయతీలు అభివృద్ధిలో వెనుకబడుతున్నాయని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నాయని అన్నారు.గ్రామీణ అభివృద్ధి సిపిఐ(ఎం) గెలుపుతోనే సాధ్యమని, పల్లెలు%-%తండాలు అభివృద్ధి చెందేందుకు ప్రజలు పోరాడే వారిని గెలిపించాలని భూక్యా వీరభద్రం కోరారు. అలాగే సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న అనవసర నిబంధనలను తొలగించాలని, వరి కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసి బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, చెరుకుమల్లి కుటుంబరావు, బానోతు బాలాజీ, తోట నాగేశ్వరరావు, వజ్జా రామారావు, బాదావత్ శ్రీనివాస్, కొండబోయిన ఉమావతి, ఏర్పుల రాములు, తూము సుధాకర్, బోయినపల్లి శ్రీనివాసరావు, బానోత్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## 500 బోనస్ - గత ఎన్నికల గుర్తుకుందా ?

- హామీ నిలబెట్టుకోవాలని నెల్లికుదురు ఇనుగుర్తి రైతులు

500 బోనస్ హామీ: రబీలో తప్పించుకుని, ఖరీఫ్‌లో గుబులు రేపుతున్న 'గత ఎన్నికల' ప్రశ్న

యూరియా కొరతతో కుంగిన పంటలుతో తక్కువ దిగుబడితో బోనస్ లేకుంటే భారీ నష్టం

నెల్లికుదురు ఇనుగుర్తి రైతుల స్పష్టం రబీ నష్టాన్ని ఈ ఖరీఫ్‌తో భర్తీ చేయాలి!

డిమాండ్ ఒక్కటే: ధాన్యం కొనుగోలు ప్రారంభం కాగానే బోనస్ సొమ్ము ఖాతాల్లో జమ చేయండి!



**తొలి అక్షరం నెల్లికుదుర్ ఇనుగుర్తి, నవంబర్ 22:** "ఈ ఖరీఫ్‌కి బోనస్ ఖాయం చేయండి!" నెల్లికుదురు ఇనుగుర్తి మండల వ్యాప్తంగా రైతుల హృదయాల్లో ఇప్పుడు మారుమోగుతున్న ఒకే ఒక్క మాట ఇది. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వరి ధాన్యానికి క్వింటాలుకు500 బోనస్ ఇస్తామన్న ప్రామాణిక హామీ, నేడు రైతులకు ఆశాదీపంలా మారి, అదే సమయంలో ప్రభుత్వాన్ని నిలదీసే ప్రశ్నగా నిలిచింది.రబీ నిరాశ, ఖరీఫ్‌పై భారం: అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది ఖరీఫ్ పంటకు బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతుల్లో ఆశలు రేపింది. అయితే, అదే ఏడాది రబీ సీజన్‌కు బోనస్ ఇవ్వకపోవడంతో ఆ ఆశలు ఒక్కసారిగా నీరుగారిపోయాయి. "ఇస్తామన్న మాట మీదే ఆధారపడ్డాం... పంటలు వేశాం... కానీ రబీకి బోనస్ ఇవ్వలేదు. మేం ఎదుర్కొంటున్న నష్టం ఎవరు చూసుకోవాలి?" అని రైతులు గుండ్ల ఉప్పన్న, జాటోత్ కిషన్ ప్రశ్నిస్తున్నారు. ఆ ఒక్కసారి వచ్చిన బోనస్‌పై నమ్మకంతోనే మండల రైతులంతా విస్తీర్ణం పెంచి ఈ ఖరీఫ్‌లో మళ్లీ వరిని భారీగా సాగు చేశారు.

యూరియా సంక్షోభం %-% దిగుబడిపై దెబ్బ: బోనస్‌పై నమ్మకంతో పంట వేసిన రైతులకు ఈ మధ్యకాలంలో మరో పెద్ద దెబ్బ తగిలింది %-% అది యూరియా సంక్షోభం. దీనిపై రాజులకొత్తపల్లి బి.ఆర్.ఎస్. గ్రామ పార్టీ అధ్యక్షులు, మధుకర్ మాట్లాడుతూ, "సమయానికి యూరియా సంచులు ఇవ్వకపోవడంతో పంటలు బలహీనపడ్డాయి. దిగుబడి గణనీయంగా పడిపోతుందని అంచనా. పరిస్థితి ఇలాగే ఉంటే రైతు బతుకు గమ్యం ఏమవుతుందో?" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడులు తగ్గడం ఖాయమనిపిస్తున్న ఈ తరుణంలో, బోనస్ కూడా రాకపోతే రైతులు భారీ నష్టాన్ని ఎదుర్కోక తప్పదనిపిస్తోంది.

రైతుల గళం %-% స్పష్టమైన డిమాండ్: గత రబీ నష్టాన్ని, ప్రస్తుత యూరియా సంక్షోభం ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని నెల్లికుదురు, ఇనుగుర్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు. చంద్రమౌళి, ప్రభాకర్, రమేష్ తదితర రైతులు ఏకగ్రీవంగా తమ వినతిని వినిపిస్తున్నారు: "వరి ధాన్యం కొనుగోలు ప్రారంభమైన వెంటనే బోనస్ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయాలి. మాట ఇచ్చింది ప్రభుత్వం, నిలబెట్టుకోవాల్సింది కూడా ప్రభుత్వమే!"

### దంతాలపల్లి: స్కూటీపై వచ్చి మేకల అపహరణ..!



**తొలి అక్షరం దంతాలపల్లి నవంబర్ 22**దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం అంగడీ నిర్వహిస్తున్నారు. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీపై 3 వారాలుగా దంతాలపల్లికి వస్తూ మేకలను అపహరిస్తున్నారు. శుక్రవారం సైతం ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి మేకలను చోరీ చేసి వెళ్తుండగా పలువురికి అనుమానం వచ్చి వారిని ఫొటోలు, వీడియోలు తీసి పోలీసులకు అందజేశారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్.ఓ.సిల పంపిణీ

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో

చెక్కులను స్వీకరించిన లబ్ధిదారులు

10,39,000 విలువగల ఎల్ఓసి మరియు

సియంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 22** ఉమ్మడి మహబూబ్ నగర్ లో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి చెక్కుల పంపిణీ.కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన అమరచింత టెండుల్కర్ రెడ్డికి 2లక్షలు మరియు కడ్తాల్ మండలం రావిచెడ్ గ్రామానికి చెందిన అంబోజి పద్మమ్మ కు 3లక్షల ఎల్ఓసిలను మరియు షాద్ నగర్ వివేకనంద కాలనీకి చెందిన మంగలి యాదమ్మ,నెహ్రూ కాలనీకి చెందిన దివ్య మరియు ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన పోలమోని రమేష్ ,గౌనికాడి స్వరూప మరియు దొడ్డి గడ్డ తండా కు చెందిన నేనావత్ హన్యా,చౌదర్ గూడ మండలం లచ్చంపేట గ్రామానికి చెందిన కావాలి నందిని,కొత్తూరు మండలానికి చెందిన కుమ్మరి యాదగిరి చారి మరియు కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన రాగాపురం సత్యనారాయణ గౌడ్,రాగాపురం అలివేలమ్మ,దత్తాయపల్లి గ్రామానికి చెందిన తట్టేపల్లి నిఖిల్ తేజ,కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎరుపుల మల్లేష్,ఏక్లాస్కాన్ పేట్ గ్రామానికి చెందిన బాయికాని గోపాల్ నందిగామ మండల్ మొదల్ల గుడా గ్రామానికి చెందిన దారా మల్లయ్య,మజీద్ మామిడిపల్లికి చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ లకు మంజూరైన మొత్తం 10,39,000/ విలువగల ఎల్ఓసి మరియు సియంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయం షాద్ నగర్ లో లబ్ధిదారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,పాపిరెడ్డి గూడా మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు,జిల్లేడు మాజీ సర్పంచ్ బాబురావు,తొమిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,పాపిరెడ్డిగూడ మాజీ ఎంపిటిసి రాంచందర్,మాజీ సర్పంచ్ హరి నాయక్,మొగిలిగిద్ద మాజీ ఎంపిటిసి రాధ క్రిష్ణ,మాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్,దతాయి పల్లి నాయకులు యాదయ్య బీఆర్ఎస్ నాయకులు బీమారం రాఘవేందర్ గౌడ్ హనుమంతు,బాలరాజ్,బిలాల్ రమేష్ గౌడ్,అన్వారీ రాజు,లింగం,దినేష్, మధు,శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దా మాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ అనలైస్ రివ్యూ ప్రోగ్రాం







దా మాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ అనలైస్ రివ్యూ ప్రోగ్రాం

ఏఐ యుగానికి దీటుగా విద్య బోధన మాస్టర్ మైండ్ మోడల్

విజినరీ ఎడ్యుకేషన్ లీడర్ అవార్డు అందుకున్న చైర్మన్ డా. సంగని రాజు

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 22**షాద్‌నగర్ టౌన్ కేంద్రంలోని మాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యా ప్రమాణాలపై అనలైస్ రివ్యూ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ జ్యోతిజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాస్టర్ మైండ్ చైర్మన్ డాక్టర్ సంగని రాజు మాట్లాడుతూ%"% ఏఐ వేగంతో మారుతున్న ఈ యుగంలో, విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దే విద్య మాస్టర్ మైండ్ ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేల మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కూల్ స్థాపన రోజునుంచే అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 150 కి పైగా ప్రీమియం స్కూళ్లలో ఒకటిగా ఎదిగిన మాస్టర్ మైండ్‌కు, దుబాయ్‌లో జరిగిన వరల్డ్ స్కూల్ సమ్మిట్‌లో విజినరీ ఎడ్యుకేషన్ లీడర్ అఫ్ దా ఇయర్ ఇండియన్ కాంక్లీవ్ " బెస్ట్ చైర్మన్ అఫ్ దా ఇయర్ అవార్డు" లభించిందని డా. సంగని రాజు అన్నారు. తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ...పాఠశాలలో 21 రకాల స్కిల్స్ ఆధారిత ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నామని,షాద్‌నగర్ బ్రాంచ్‌కు ప్రత్యేక అవార్డు ద బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ సిబ్బంది కృషికి నిదర్శనమని,పాఠ్య ప్రణాళికలో సిబిస్ఈ,ఐసీస్ఈ, స్టేట్, ఇంటిగ్రేటెడ్ సిలబస్‌లను సమన్వయం చేసి ప్రామాణికంగా అమలు చేస్తున్నామని వివరించారు.తాజా సాంకేతిక పరిజ్ఞానాలైన ఏఐ, చాట్ జీపీటీ లను విద్యాబోధనలో భాగం చేస్తున్నామనీ, విద్యార్థులు ఏ పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనేలా 360 డిగ్రీ ఛాలెంజెస్ మోడల్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఎలాంటి అవాంతరాలు ఎదుర్కొన్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అధికమించే విధంగా విద్యార్థులను బలపరుస్తున్నామని తెలిపారు.విలువలతో కూడిన విద్య, సంస్కారవంతమైన అభ్యాసం మాస్టర్ మైండ్ లక్ష్యమని స్పష్టం చేశారు.స్కూల్ అండ్ లైఫ్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న వేల మంది ఉపాధ్యాయులకు నిరంతర మానిటరింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తూ బోధన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, లావణ్య, మనోజ్, ఇంచార్జ్ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, ప్రిన్సిపల్ జ్యోతిజ, అకాడమీడీన్ రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్వతమ్మగూడెంలో అభివృద్ధి శంఖారావం

కొత్త జిపి భవనానికి శ్రీకారం - ప్రజా పరిపాలనకు కొత్త దిశ

కాంగ్రెస్ హయాంలోనే గ్రామ పాలన సుస్థిరం -%

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవ్ రెడ్డి

ఉపాధి హామీ నిధులతో 20 లక్షల రూపాయల వ్యయంతో జిపి భవన నిర్మాణం ప్రారంభం

స్థలదాత సొంటిరెడ్డి వెంకట రెడ్డి కుటుంబానికి ఘన సన్మానం

తహసీల్దార్ నరేష్ చేతుల మీదుగా భూమి పూజ

- ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో వేడుక






**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 22**నెల్లికుదురు మండలంలోని పార్వతమ్మగూడెంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శనివారం శుభారంభం జరిగింది. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న జిపి భవనానికి తహసీల్దార్ చందా నరేష్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవ్ రెడ్డి కలిసి భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా యాదవ్ రెడ్డి మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామ పరిపాలన బలోపేతం అవుతున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్రామీణ అభివృద్ధి వేగంగా కొనసాగుతోంది. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు" అన్నారు.

**స్థలదాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

గ్రామపంచాయతీ భవనానికి స్థలం అందించిన సొంటిరెడ్డి వెంకట్ రెడ్డి వంశస్థుల నిర్ణయం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. వారికి దుశాలాలతో ప్రత్యేక సన్మానం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి హెచ్. వెంకటేశ్వర్లు, జిపిఓ మురళి రెడ్డి, అలాగే వలబోజు వెంకటేశ్వర్లు, ఎదళ్ల వెంకట్ రెడ్డి, మంగి మల్లయ్య, సొంటిరెడ్డి బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, మట్ట వెంకట్ రెడ్డి, సింగిరెడ్డి మహేష్, తోట యాకయ్య, పెరుమాండ్ల జగన్, జానపాటి మంగమ్మతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహానం నడిపే వారిపై కఠిన చర్యలు






షాద్ నగర్ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు

15 వాహనాలపై కేసులు నమోదు ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ స్పష్టం

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 22** షాద్‌నగర్ పట్టణ పరిధిలోని చటన్‌పల్లి గేట్ వద్ద ట్రాఫిక్ పోలీసులు శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించగా.... 15 వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసినట్టు నిర్ధారించారు. సంబంధిత వారిపై డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ...

ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పెట్టే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. రోడ్లపై ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని, ఇటువంటి ప్రత్యేక డ్రైవింగ్ తనిఖీలు తరచూ కొనసాగుతాయని తెలిపారు.డ్రైవింగ్ చేసే ముందు మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, ఓవర్ లోడ్ ,సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం,హెల్మెట్ ధరించకపోవడం లాంటి వాటి పట్ల కఠిన చర్యలు ఉంటాయి.

200 పాయింట్లు దాటితే 3 నెలల పాటు జైలు శిక్ష చేయబడుతుంది. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపండి. క్షేమంగా ఇంటికి చేరండి.సీఐ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్





నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ రెండవ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వేలిముద్రలతో ఇతర సాక్ష్యాధారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. ఈ మొబైల్ వాహనం లో విధులు నిర్వహించేందుకు ఆరుగురు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందజేయడం జరిగిందని సీపీ తెలియజేసారు. ఈ కార్యక్రమం డిసిపి అంకిత్ కుమార్,గుణ శేఖర్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు, ఆర్. ఐ లు, ఫింగర్ ప్రింట్ ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు ఎస్పీగా కేకన్ బాధ్యతలు



**తొలి అక్షరం ములుగు నవంబర్ 22 :**ములుగు జిల్లా ఎస్పీగా సుధీర్ రాంనాథ్ కేకన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కొద్దిసేపటి క్రితం జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకున్న ఆయన విధుల్లో చేరారు. జిల్లాలో పనిచేస్తున్న పోలీసు అధికారులు కేకను ఘన స్వాగతం పలికారు. నిన్నటి వరకు ములుగులో ఎస్పీగా ఉన్న శబరీష్ మహబూబాబాద్కు బదిలీ కాగా.. అక్కడ ఎస్పీగా పనిచేస్తున్న కేకన్ను ములుగు జిల్లాకు ప్రభుత్వం బదిలీ చేసింది.

### చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద (బిక్ష) కార్యక్రమం నిర్వహించిన వీర్లపల్లి గ్రామానికి చెందిన శివ కుమార్ ముఖ్య అతిథిగా విచెసిన గిరీషన్ నాయర్ గురుస్వామి మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 22** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలలో అయ్యప్ప స్వాములకు మొదటి రోజు వీర్ల పల్లి గ్రామనికి చెందిన శివ కుమార్ నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదానం ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి యేటా దాతలు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అంతుకుముందు ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వన్నాడా ప్రకాష్ గౌడ్, గునెల్లి రమేష్ స్వామి, శ్రీశైలం గౌడ్, సికేర రమేష్ స్వామి, బాల్ రెడ్డి స్వామి, రాయికల్ శ్రీనివాస్, వినోద్ స్వామి, ప్యాటా విశ్వేష్ స్వామి, అక్షిత్ స్వామి, రోహిత్ గౌడ్, సింగపాగ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారం

### డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విష్ణువర్ధన్ సూపరిండెంట్






**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 22**జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారం చివరి శుక్రవారం రోజు రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కే .లలితాదేవి ఆదేశానుసారం, షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా వచ్చిన షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి వజాత శిశువుల సంరక్షణ కార్యక్రమంలో కాంప్ అయినా తల్లులతో నవజాత శిశువుల సంరక్షణ గురించి తెలియజేశారు. నవజాత శిశువుల సంరక్షణ లో వెచ్చదనం అందించడం, పొడిగా ఉంచడం సున్నితమైన స్పర్శ ఇవ్వడం సరైన నిద్ర పద్ధతులను అనుసరించడం శిశువును శుభ్రంగా ఉంచడం మరియు వారిని సురక్షితంగా ఉంచడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలు . తల్లితండ్రులు తమ బిడ్డతో బంధాన్ని ఏర్పరుచుకోవడానికి మరియు శిశువుకు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహాయపడడానికి సరైన సంరక్షణ అవసరమని తెలియజేశారు. శిశువుల ఈ చలికాలంలో వెచ్చగా ఉంచాలని మరియు శిశువులకు సరైన దుస్తులు ధరింప చేయాలని, తద్వారా వారికి చలి వేయదని చెప్పారు. సున్నితమైన స్పర్శ శిశువును సున్నితంగా నిమ్మరడం లేదా కంగారు కేర్ ( చర్మంతో చర్మాని అంటిపెట్టుకొని పెట్టుకోవడం) వంటి పద్ధతులు శిశువును ప్రశాంతంగా ఉంచడానికి మరియు వారి హృదయ స్పందన నియంతించడానికి సహాయపడుతారని తెలియచేశారు. శిశువు ఎల్లప్పుడూ వెనక్కి తిరిగి పడుకోబెట్టాలని ముఖ్యంగా నిద్రలో ఉన్నప్పుడు ముఖము మరియు తల తప్పకుండా చూసుకోవాలని తెలియజేశారు. శిశు శరీరాన్ని శుభ్రం చేయడానికి సాధా నీటిలో తడిపిన వెచ్చని గుడ్డను ఉపయోగించాలని, తేలిక పాటు సబ్బును ఉపయోగించినట్లయితే , అది చికాకు కలిగించకుండా చూసుకోండి అని చేతులు, కాళ్లు, చెవుల వెనక మరియు చంకల వంటి మడతలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. శిశువు 24 గంటల నుండి 48 గంటల లోపు మలవిసర్జన చేయకపోతే శిశువుకు తగినంత పాలు అందడం లేదని అర్థం చేసుకోవాలి అని అప్పుడు వైద్యుడిని సంప్రదించాలని చెప్పారు. శిశువును పట్టుకున్నప్పుడు వేడి ద్రవాలు మరియు వేడి ఆహార పదార్థాలు తీసుకెళ్లడం ప్రమాదకరమని చెప్పారు. శిశువుకు పుట్టిన అరగంటలోపే తల్లి పాలు తాపించాలని, మరియు 6 నెలలకు వరకు తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆసుపత్రి సూపరిండెంట్ విష్ణువర్ధన్, సివిల్ సర్జన్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ ఎం విజయకుమార్, డాక్టర్ సెమినా నస్రిన్, డాక్టర్ ఆంజనేయులు మరియు ఆస్పత్రి సిబ్బంది స్టాఫ్ నర్సులు మొదలగున్న వారు పాల్గొన్నారు.

## అందినంత సేవిస్తూ.. ఆరోగ్యాన్ని ఇస్తూ.. ఆరోగ్యంమస్తు అంటున్న అవాబిల్ ఫౌండేషన్..






### శివ గార్డెన్ లో రేపు ఉచిత వైద్య ఆరోగ్య సేవలు.. ముఖ్యఅతిథిగా హాజరుకానున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరుపేదలకు ఉచిత వైద్య మెగా ఆరోగ్య శిబిరం

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 22**కలిసికట్టుగా ముందుకు వస్తున్నారు.. అనారోగ్య బాధితులకు సేవలు అందిస్తున్నారు.. నిరుపేదలను ఆరోగ్యమస్తు అని దీవిస్తున్నారు..షాద్ నగర్ పట్టణంలో "అబాబిల్ ఫౌండేషన్" ద్వారా అందిస్తున్న సేవలు ఇవి. సంస్థకు చెందిన మహమ్మద్ హాఫీస్ అన్వర్, సయ్యద్ ఇర్ఫాన్, మొహమ్మద్ సాదిక్, మహమ్మద్ నవాజ్, ఖాలేద్ ఖాన్, అజార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ద్వారా ఈ సేవలను అందిస్తున్నారు.ఇందులో అనస్థీషియా, ఎమర్జెన్సీ, సర్జరీ, గైనకాలజిస్ట్, పెడిట్రిక్స్, డెర్మటాలజీ, బి డి ఎస్ డెంటల్, ఫిజియోథెరపిస్ట్ సేవలు కూడా అందుబాటులో ఉన్నట్లు వారు వెల్లడించారు. పట్టణంలోని నెహ్రూ కాలనిలో గల శివ గార్డెన్ లో ఆదివారం నిర్వహించనున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. వైద్య సేవలు చేసుకోవడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదల కోసం ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

సేవలు అద్భుతం..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం అత్యంత ఖరీదైన ప్రక్రియగా మారిందని, ఇలాంటి సమయంలో లక్షల ఖర్చు అయ్యే వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న "అబాబిల్ ఫౌండేషన్" అడుగులు ఆదర్శవంతమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జరగనున్న కార్యక్రమానికి నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ నిరుపేదలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వ ఆసుపత్రికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఇలాంటి దాతలు ముందుకు వచ్చి నిరుపేదలకు ఖరీదైన వైద్యాన్ని అందించగలిగితే అది ఎంతో ప్రయోజనకరమైనదిగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. అబాబిల్ ఫౌండేషన్ ద్వారా దాతలు ఇలా నిరుపేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.

## ఘనంగా దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు

హనుమకొండ టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో కార్యకర్తల మధ్య జరుపుకోవడం జరిగింది దీనికి హాజరైన మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,కార్పొరేటర్లు శోదా కిరణ్,చెన్నం మధు,డివిజన్ ప్రెసిడెంట్ గొల్లపల్లి చందర్,డివిజన్ కార్యకర్తలు ,డివిజన్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్స్ అందరూ వచ్చి దాస్యం వినయ భాస్కర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ కార్పొరేటర్లకు శుభాభినందనలు తెలియజేయడం జరిగింది రాబోయే ఎలక్షన్స్ లో ఘన విజయం మనదే అనే ధీమా వ్యక్తం చేయడం జరిగింది ఈ జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ అభిమానులు కార్పొరేటర్లు అందరూ వచ్చి జన్మదిన వేడుక చేసినందుకు గాను భాస్కర్ వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది





## వీళ్ళ ఎర్రి కాకపోతే..



తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 22:

నాయకున్ని చంపితే
తిరుగుబాటు ఆగిపోద్దా?
గాల్లోకి లేచే
పిడికిళ్ళు ఆగిపోతయా?
నినాదాలిచ్చేజి
గొంతులు మూగబోతయా?
అమాయకత్వమా?
అవివేకమా?
లేకజి
మూర□త్వమా?

వీళ్ళ ఎర్రి కాకపోతే..
బతుకునిస్తున్నజి
అడవితల్లిని
బొందలగడ్డగ చేసి
బాక్సైట్జి
బంగారం
తవ్వుకపోతమంటే
ఊకోనికి
అడవిబిడ్డలేమైన
తెలివి లేనోళ్ళకున్నర?
చైతన్యం లేనోళ్ళనుకున్నర?
లేకజి
ఆసరా లేనోళ్ళనుకున్నర?
వీళ్ళ ఎర్రి కాకపోతే..
సర్కారుజి
సక్కగ సూడక
ఆటబొమ్మల మాదిరి
ఆడిస్తూ
మనుష్యులుగానేజి
లెక్కగట్టకుంటే
గుండెలకద్దుకొని
అక్షరం నేర్పి
బతుకులకు
అర్థం చూపిన
ఎర్ర మల్లెల నీడను
కనపడనియ్యమనిజి
రంకెలేస్తున్న
వీళ్ళకు తెల్వదేమో?
కాలం మారంగనే
మొలకలొస్తయనిజి
అది
ప్రకృతి ధర్మమని..

**డాక్టర్ ఫిరోజ్కాకతీయ యూనివర్సిటీ**

## ఇబ్బందుల్లో ఉన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంని కలుసుకున్న షాద్ నగర్ ఉద్యమ నేతలు





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 22** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంని కలిసినారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వమిచ్చిన హామీలను అమలు చేయుటకు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావొస్తుంది కాబట్టి మీరు గ్రామీణ స్థాయిలో ఎంతోమంది ఉద్యమకారులు చాల మంది ఇబ్బందిలో ఉన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడానికి మీరు ఉద్యమకాల తరఫున సహకరించాలని ప్రొఫెసర్ కోదండరామ్ సార్ ను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి కోరినారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యా సాగర్ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోశాధికారి టీజీ శ్రీనివాస్, కల్లెం నరసింహారెడ్డి, ఆంజనేయులు ఆనంద రెడ్డి మొదలగున వారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడి పైడాకుల అశోక్ నియామకం



**తొలి అక్షరం ములుగు నవంబర్ 22 :**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మరోసారి పైడాకుల అశోక్ను నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. ములుగు జిల్లాలో పార్టీ శ్రేణులను మరింత బలోపేతం చేయడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ దూసుకుపోవడానికి ఈ నిర్ణయం కీలకమైందిగా రాజకీయంగా విశ్లేషిస్తున్నారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో పాటు, పార్టీ హైకమాండ్ నుంచి వచ్చిన సూచనల మేరకు ఈ నియామకం జరిగినట్లు సమాచారం. ములుగు జిల్లాలో కాంగ్రెస్ కార్యకలాపాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో, విస్తృత అనుభవం, కార్యకర్తలతో సత్సంబంధాలు, మౌలిక స్థాయిలో బలమైన నెట్వర్క్ ఉన్న అశోక్ను ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## వందే మాతరం గేయం ఒక స్ఫూర్తిదాయక మంత్రం





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 22** వందే మాతరం గేయం రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నందిగామ మండల కేంద్రంలోని చేగూరు ఉన్నత పాఠశాల లో మండల బీజేపీ అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్, అన్నారం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలనలో దేశ ఐక్యత, స్ఫూర్తిని నింపిన వందేమాతరం గేయం అని ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది మహనీయులు వందే మాతరం అని నినదించి ప్రాణ త్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారుదేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి నిర్ణయంతో ప్రతి స్కూల్, కాలేజ్ ముఖ్య కూడలిలో వందేమాతరం కార్యక్రమం చేపట్టి వందే మాతరం ద్వారా ఐక్యతను చాటాలని పిలుపు నిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు , మండల ఉపాధ్యక్షులు జంగయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మందు-బిర్యానీతో యువతను మోసగించే ప్రచారాలకు చెక్

**ఈసారి గ్రామ నాయకత్వం యువత చేతుల్లోనే!**
**పాత అభ్యర్థుల ప్రలోభాల పాలిట కాకుండా మార్పు కోసం యువత**
**- "గ్రామం మార్చేది మేమే!" అంటూ ముందుకు వస్తున్న కొత్త తరం**
**-అభ్యర్థుల కోసం కాదని అభ్యర్థిగానే నిలవాలని సిద్ధమవుతున్న యువజన శక్తి**
**-స్థానిక ఎన్నికల వేళ పండగలా మారిన యువత జోష్, రాజకీయ రంగం వేడెక్కింపు**



**తొలి అక్షరం. ఇనుగుర్తి నవంబర్ 22** స్థానిక ఎన్నికల వేళ గ్రామాల్లో మళ్లీ పండగ వాతావరణం మొదలవనుంది . రోడ్ల మీద ర్యాలీలు, బైక్ సౌండ్లు, నినాదాలతో పల్లెలన్నీ సందడిగా మారాయి. ప్రతి ఎన్నికల్లోలా ఈసారి కూడా అభ్యర్థులు యువతను తమ వైపు తిప్పుకోవటానికి పాత పద్ధతులను మళ్లీ తెరపైకి తీసుకొచ్చారు. "మందు%ౌ% బిర్యానీ%ౌ% పార్టీ%ౌ%" అంటూ రాత్రి రహస్య మీటింగులు, పగళ్లే బహిరంగ ప్రలోభాలు %-% ఇలాగే యువతను ఆకర్షించేందుకు పలు ప్రయత్నాలు సాగుతూనే ఉంటాయి.కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రలోభాల వెంట వెళ్లే జమానా తగ్గిపోయింది. అభివృద్ధి, పారదర్శకత, స్వయంకృషి వంటి అంశాలపై యువతలో వెరైటీ అవగాహన పెరుగుతోంది. గ్రామంలో నిలబడే అభ్యర్థుల కంటే గ్రామం కోసం పనిచేయాలనే, మార్పు తేవాలనే ఆలోచనలు యువతలో మేల్కొంటున్నాయి.యువత ఇప్పుడు బహిరంగంగానే చెబుతోంది"తిండితో కాదు%ౌ% అభివృద్ధితో మాకు ఓట్లు వస్తాయి.ఇవ్వరాని%ౌ% మేమే అభ్యర్థులమవుతాం!' 'చాలా గ్రామాల్లో యువకులు సర్పంచ్, వార్డ్‌లెవల్ స్థానాలపై పోటీ చేయాలని నిర్ణయించుకుంటున్నారు. గ్రామ ప్రజల సమస్యలు ఏవి, వాటికి ఎలాంటి పరిష్కారాలు అవసరం, గ్రామ అభివృద్ధికి ఏం చేయాలన్న బ్లూప్రింట్‌తో కొత్త తరం ముందుకు వస్తోంది.యువత జోష్ కారణంగా ఎన్నికల రంగం మరింత వేడెక్కింది. బైక్ ర్యాలీలు, డిజిటల్ ప్రచారం, డోర్%-%టు%-%డోర్ కలయికలు %-% ఇవన్నీ యువతే ముందుండి నడిపియనున్నారు .ఈసారి గ్రామాల్లో జరుగుతున్న అసలు చర్చ ఒక్కటే"ఈసారీ అభ్యర్థులు ఎవరూ కాదు అభ్యర్థిగానే నిలబడేది యువతే!"

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.





**మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతీ.**
**ఇంటింటికి ఇందిరమ్మ చీర.**
**ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి.**
**ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి.**
**ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



తొలి అక్షరం, ములుగు నవంబర్ 22%ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతీఅని, మహిళలు వ్యాపార రంగంలో రాణించడానికి వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. శనివారం ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి మంత్రి సీతక్క మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. అనంతరం ములుగు మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 370 సంఘాలకు నలభై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల చెక్కను అందచేయడంతో పాటు 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 195 సంఘాలకు ఇరువై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం గోవిందరావు పేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 283 సంఘాలకు ఇరువై తొమ్మిది కోట్ల ఎనభై ఆరు లక్షల యాభై వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు.అనంతరం తాడ్వాయి మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 120 సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం తాడ్వాయి మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ సందర్భాలాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళ లేనిదే సృష్టి లేదని, మహిళలు ఎక్కడ పూజిస్తారో అక్కడ దేవతలు వెలుస్తారని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని గౌరవించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలను ప్రవేశ పెడుతున్నారని వివరించారు. మహిళా సంఘాల గ్రూపులోని ప్రతి మహిళను గుర్తించడానికి ప్రత్యేక చీరలను పంపిణీ చేస్తున్నామని, సిరిసిల్లలో నేత కార్మికులచే తయారు చేయించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆహ్వానించడానికి చీరే సారే తో ఆహ్వానం పలుకుతామని అదే తరహాలో సంఘంలో చేర్చడానికి చీరలతో ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులు 25 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఆకాశంలో సగభాగం మహిళలే ఉండగా మన నియోజకవర్గాలలో సైతం సగభాగం మహిళలు ఉన్నారని అన్నారు. తనకు సోదరులు ఎవరు లేరని నియోజకవర్గంలోని మహిళలు, పురుషులే అక్క చెల్లెల్ని అన్నదమ్ములని, నియోజకవర్గమే తన కుటుంబమని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 8వ తేదీ లోపు ప్రతి మహిళకు చీరలను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సీతక్క సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర మహిళా శక్తి సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని తెలిపారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని అన్నారు. ప్రస్తుతం మహిళలు కాలంతో పోటీ పడడమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉన్నత స్థానాలలో ఉన్నత అధికారులలో తమ ఉనికిని చాటుకుంటున్నారని అటెండర్ నుంచి కలెక్టర్ వరకు కూడా మహిళ అధికారులు పని చేస్తున్నారని అన్నారు. వార్డ్ మెంబర్ నుంచి మంత్రులుగా రాష్ట్రపతి వరకు మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందని , గతంలో మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితమై ఉండేవారని వారిపై అనేక ఆంక్షలు ఉండేవని ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవడమే కాక కోట్ల రూపాయలను వ్యాపారాలను కూడా నిర్వహిస్తున్నారని తెలంగాణలో ఒక మహిళా సంఘానికి గరిష్టంగా 20 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా వ్యాపార రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని తెలిపారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను గౌరవించాలి, మహిళల్ని కాపాడాలి, మహిళలను ఆర్థికంగా ఎదిగించే విధంగా సహాయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇన్సూరెన్సులు, వంటి అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.మహిళా సంఘ సభ్యులను ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే విధంగా వారికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ విధానాన్ని ఏర్పాటు చేశామని ఈ నేపథ్యంలోని గత సంవత్సరం నరకాలం పాటు సిరిసిల్ల నేత కార్మికులతో నేయించిన చీరాలను పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా నేత కార్మికులకు కూడా ఉపాధి అందుతుందని అన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అదేవిధంగా మహిళా సంఘం సభ్యులకు అదే బస్సులకు యజమానులు కూడా చేసిందని, మహిళలకు పెట్రోల్ బంకులు ఇందిరా శక్తి క్యాంటీన్, వడ్డీ లేని రుణాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ ఈ విధంగా సుమారుగా 20 నుంచి 25 రకాల వ్యాపారాలను మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు.తెలంగాణలో చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని , ఒక కుటుంబంలో మహిళ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం సభ్యులు అందరూ సంతోషంగా ఉంటారని తెలంగాణ ప్రభుత్వం అందరి సంతోషాన్ని ఎల్లప్పుడూ కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, పిఎస్ సి ఎస్ చైర్మన్లు సత్తి రెడ్డి, రాములు, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఏ పి డి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాద్ కాంగ్రెస్ పగ్గాలు డా. ఉమా మురళీ నాయక్‌కు! 'పార్టీకి కొత్త మహిళ శక్తి'

### ఇనుగుర్తి కాంగ్రెస్ ఓబీసీ మండల అధ్యక్షులు మర్ధ హరికృష్ణ



**తొలి అక్షరం ఇనుగుర్తి నవంబర్ 22**మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక మార్పు చోటు చేసుకుంది. మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ భూక్య ఉమా మురళీ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది.డాక్టర్ ఉమా మురళీ నాయక్ కి ఈ కీలక బాధ్యతలు అప్పగించడంపై జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. ఈ నియామకాన్ని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షుడు మర్ధ హరికృష్ణ స్వాగతిస్తూ, ఆమెకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు హరికృష్ణ మాట్లాడుతూ:"డాక్టర్ భూక్య ఉమా మురళీ నాయక్ నియామకం పార్టీకి కొత్త శక్తిని, ఉత్తేజాన్ని ఇస్తుందని నేను విశ్వసిస్తున్నాను. మాజీ మున్సిపల్ చైర్మన్‌గా ఆమె చేసిన సేవలు, ప్రజల్లో ఆమెకున్న ఆదరణ పార్టీకి పెద్ద బలం. కాంగ్రెస్ అధిష్టానం మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆమె నాయకత్వంలో మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ముఖ్యంగా రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ఆమె కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

## గ్రామల అభివృద్ధే ధ్యేయం..

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 22:**గ్రామల అభివృద్ధే ధ్యేయం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు,శనివారం నాడు రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో 10:00 లక్షలు వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభించి., సిరిపురం గ్రామంలో 12:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి., 15:00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి.,భోగారం గ్రామంలో రూ. 05:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి., నీర్నేముల గ్రామంలో 30:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చ్కెర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మహబూబాబాద్ కాంగ్రెస్‌లో కొత్త శక్తి, ఉత్సాహం! డీసీసీ అధ్యక్షురాలిగా ఉమా మురళి నాయక్ నియామకం



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 22**మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి అసలు శక్తి, కొత్త ఉత్సాహం, దిశా%–%దశలను మార్చే నాయకత్వం లభించిందని నెల్లికుదురు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకుతోట సతీష్ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ ఉమా మురళి నాయక్ డీసీసీ అధ్యక్షురాలుగా నియమితులు కావడం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ:ప్రజల కోసం పుట్టిన నాయకురాలు, బడుగు%–%బలహీన వర్గాల కోసం నిస్వార్థంగా పోరాటం చేసే హృదయమూర్తి డాక్టర్ ఉమా మురళి నాయక్. సేవ, సౌజన్యం, సమాన దృష్టితో ప్రజలను ఆదరించే ఆప్యాయత కలిగిన వ్యక్తిత్వం ఆమెది. నాయకత్వంలో దృఢత్వం, నిర్ణయాలలో స్పష్టత, పనిలో నిష్ఠ ‿ ఇవన్నీ ఆమెను ప్రజలకు అత్యంత చేరువ చేశాయి," అని ప్రశంసించారు.గత టీఆర్ఎస్ పాలనలో వికటమైన రాజకీయ పరిస్థితుల్లో కూడా వెనక్కి తగ్గకుండా సింహస్వభావంతో నిలబడి మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా ఘన విజయం సాధించడం ఆమె ప్రజాభిమానం ఎంత అపారమో నిరూపించిందని ఆయన గుర్తుచేశారు. "ప్రజల కోసం శ్రమించడం, వారి సమస్యలను వినడం, వాటి పరిష్కారానికి రాత్రింబవళ్ళు కృషి చేయడం ‿ ఇవన్నీ ఉమా ప్రత్యేకతలు" అని వివరించారు."డీసీసీ అధ్యక్షురాలుగా ఆమె బాధ్యతలు స్వీకరించడం కాంగ్రెస్‌కు ఒక గొప్ప శక్తి. మహబూబాబాద్ జిల్లాకు అభివృద్ధి, గిరిజన%–%గ్రామీణ వర్గాలకు న్యాయం, యువతకు అవకాశాలు, మహిళలకు ఆధికారం ‿ ఈ నాలుగు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల సామర్థ్యం ఉంది," అని ఆకుతోట సతీష్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఆటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ.






శనివారం హనుమకొండలోని డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంఘనంగా నిర్వహించబడింది.మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం చేపట్టిన "మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి"" కార్యక్రమంలో భాగంగా ఈ పంపిణీ జరిగింది. పండుగ సందడి వాతావరణం లో మహిళలు హర్షాతిరేకాలతో కార్యక్రమం సాగింది.హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొనగా,హన్మకొండ డిసిసిబి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,ఆప్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలు మహిళ సంఘాల సభ్యులకుచీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన అద్భుతమైన రంగు తో చీరలు తయారు చేయించినందుకు మంత్రులు సితక్క, తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ త్యాగలగడ్డ ఓరుగల్లు అని, మహిళలు అనుకున్నది సాధిస్తారని అన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు. మహిళాల ధైర్యం నాయకత్వం పట్టుదల దేశాభివృద్ధికి కీలకమని అన్నారు.మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ స్వయం సహాయక కార్యక్రమాలు మహిళలను మరింత శక్తివంతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సంకల్ప దిశగా సాగుతున్నదని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామని, ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామని, వడ్డీ లేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ, మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు. రాజకీయాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణిచేస్తున్నామన్నారు.మొదటి విడతలో గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, పంపిణీ చేస్తున్నట్లు వచ్చే మార్చి నెలలో రెండవ విడతలో పట్టణ ప్రాంతం మున్సిపాలిటీలోని 35 లక్షల మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తామన్నారు.మహిళా సంఘాల్లో సభ్యత్వం లేని మహిళలను సంఘాల్లో చేర్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు 18 ఏళ్లు నిండిన దారిద్ర్యరేఖకు దిగువనన్న ప్రతి మహిళకు చీర అందించాలని మంత్రి కోరారు. ఇలాంటి వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా పంపిణీకు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను సూచించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.... దేశ ప్రగతి మహిళల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేయడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడమే కాకుండా మహిళలను పారిశ్రామిక వేత్తలు తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. ప్రతీ రంగంలో మహిళలను భాగస్వాములను చేస్తూ మహిళను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మన ముఖ్యమంత్రి మహిళలకు అండగా నిలుస్తున్నారని వెల్లడించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన చేసుకుంటూ ముందుకెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. తాము నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మొక్కవోని ధైర్యం తో ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తున్నామన్నారు. ఆకాశ రంగును నేలకు దించుతూ మహిళలకు నీలి రంగు చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళలకు భూమాత కు ఉన్నంత ఓపిక ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని షెడ్యూల్ ఖరారు చేసి, ప్రతీ ఇంటికీ వెళ్లి బొట్టు పెట్టి చీర సారె అందించడం జరుగుతుందని, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోఇప్పటివరకు 1,24,416 మంది సభ్యులు ఉన్నారని, మరో కొత్తగా 42 వేల మంది సభ్యులను చేర్పించడం జరుగుతుందని, వారికి కూడా చీరల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ చీరలస్వర్గం అనేది ఎక్కడున్న నేలపైకి దించుదాం అనే ప్రార్థన గీతాన్ని పోలిన విధంగా ఈ చీరలను తయారు చేయించడం జరిగింది... దీనిని డిజైన్ చేసిన అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ,పంచాయతీరాజ్ నీటిపారుదల శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్స్టైల్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు లు నీలి రంగు రావి ఆకు పవిత్రతకు...పట్టుదలకు నిదర్శనంగా ఇందిరమ్మ చీరలున్నాయని, అదే స్ఫూర్తి తో మహిళా సంఘాలు ముందుకు వెళ్ళాలని ... జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో రామిరెడ్డి, డిఆర్డీఓ, సెర్ప్ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకునేది లేదు

### మాజీ శాసనసభ్యులుచిరుమర్తి లింగయ్య




**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 22:**రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మందడి సాగర్ రెడ్డి పండించిన వడ్లను గ్రామంలో కాంటా వేసి మిల్లుకు పంపించిన తర్వాత, మిల్ యాజమాన్యం వడ్లు దించుకోవడానికి నిరాకరించిన విషయంపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు..నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉన్నా వడ్లు ఎందుకు దించుకోవడం లేదని ప్రశ్నించగా పైనుండి ఒత్తిడి ఉంది బిఆర్ఎస్ పార్టీ నాయకుల పంట దించుకోవద్దని చెప్పారు అనే సమాధానం మిల్ నిర్వాహకులు ఇవ్వడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు...

ఈ విషయంపై నేడు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జిల్లా కలెక్టర్ కి ఫోన్ కాల్ ద్వారా సంప్రదించగా వారి స్పందించకపోవడంతో, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి దీనిపై వివరణ కోరారు...అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలతో వివక్షకు పాల్పడుతూ రైతుల పంట స్వీకరణలో ఆటంకాలు సృష్టించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.. రైతు పండించిన పంటకు హక్కుగా లభించాల్సిన పంట కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరుగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు...రైతు పండించిన పంటను వడ్లు రెండు గంటలలోపు దించుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో కేటీఆర్ హరీష్ రావు తో కలిసి భువనగిరి కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్ వేమవరం సుధీర్ బాబు గొరిగే నరసింహతెలంగాణ ఉద్యమకారులు ఎస్కే చాంద్ సార్ నాయకులు మందడి సాగర్ రెడ్డి బద్దుల రమేష్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్‌కార్యదర్శి రవ్వ. నరసింహానాయకులు మాంటి లింగస్వామి రాస వెంకటేశ్వర్లు ఆవుల శ్రీధర్ గర్దాస్ కరుణాకర్ సింగబోయిన సత్యనారాయణ బొడ్డుపల్లి రాజు నల్ల సైదులు పడాల వెంకటేశం నల్ల చంద్రయ్య మాంటి బిక్షమయ్య గర్దాసు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి



**రామన్నపేట నవంబర్ 22**అక్రమంగా ధాన్యమును మిల్లుకు తరలించిన వ్యక్తులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కోరారు.శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వారు విలేకరులతో మాట్లాడుతూ శు క్రవారం నాడు రామన్నపేట మండలంలోని తుమ్మల గూడెం పిఎసిఎస్ సెంటర్లోని ధాన్యాన్ని పిఎసిఎస్ సెంటర్ మార్కెట్ ఇన్చార్జిగా ఉన్న వ్యక్తిని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మందడి విద్యాసాగర్ రెడ్డి బెదిరించి ధాన్యాన్ని సీరియల్ లేకుండా తరలించారు. మందడి సాగర్ రెడ్డి తనఇంటి దగ్గర ధాన్యం పోసుకొని బినామీ పేరు మీద ధాన్యాన్ని లారీ లోడ్ చేసి స్థానిక రైస్ మిల్లుకు పంపించడం జరిగింది. దీంతో స్థానిక రైతులు గుర్తించి సంబంధిత అధికారులకు మరియు పిఏ సిఎస్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు మరియు స్థానిక రైతులు పై బిఆర్ఎస్ నాయకులు మాకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అండదండలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతూ గ్రామంలో కరెంటును కూడా బంద్ చేయించి ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన మాదిరిగా చేస్తే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం సహించదని అన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పున్న రమేష్, పున్న జగన్మోహన్,పూస బాలకిషన్, గోదాసు పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, గుత్తా నర్సిరెడ్డి, మేడి రవి, పెద్దగోని వెంకటేశం,పిట్ట వెంకట్ రెడ్డి, రామిని రమేష్, బొడ్డు సురేందర్రావు, ఎండి జమీరుద్దీన్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మెట్రోలో కొత్త చిక్కు.. 2 గంటలు దాటితే ఫైన్!

**మెట్రో స్టేషన్‌లో 120 నిమిషాల సమయ నిబంధన**
**సమయం దాటితే ప్రయాణికులపై**
**అదనపు ఛార్జీల భారం**
**నిబంధనపై అవగాహన**
**లేక ఇబ్బంది పడుతున్న జనం**
**రైళ్ల ఆలస్యమే సమస్యకు**
**కారణమంటున్న ప్రయాణికులు**
**సమయ పరిమితిని పెంచాలని**
**అధికారులకు విజ్ఞప్తి**



హైదరాబాద్ మెట్రో ప్రయాణికులు కొత్త చిక్కును ఎదుర్కొంటున్నారు. తమ ప్రమేయం లేకుండానే అదనపు ఛార్జీల రూపంలో జరిమానాలు కట్టాల్సి వస్తోందని వాపోతున్నారు. మెట్రో స్టేషన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి బయటకు వెళ్లే వరకు ప్రయాణికులకు 120 నిమిషాల (రెండు గంటలు) సమయ పరిమితి ఉండగా, ఈ నిబంధనపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నారు.వివరాల్లోకి వెళితే... మెట్రో ప్రయాణికులు టికెట్ కొన్న 30 నిమిషాల్లోపు స్టేషన్‌లోకి ప్రవేశించి, ప్రయాణం ముగించుకుని 120 నిమిషాల్లోపు బయటకు రావాల్సి ఉంటుంది. ఈ సమయం దాటితే అదనపు ఛార్జీని విధిస్తుంది. ఇటీవల ఓ వ్యక్తి రాయదుర్గంలో మెట్రో ఎక్కి, పరేడ్‌గ్రౌండ్‌లో దిగి, అక్కడి నుంచి జేబీఎస్‌కు నడిచి వెళ్లి మరో రైలెక్కి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో దిగారు. అతని ప్రయాణ సమయం గంటన్నర మాత్రమే అయినా, వ్యవస్థలో మొత్తం గడిపిన సమయం రెండు గంటలు దాటడంతో అతనికి రూ.15 అదనపు ఛార్జీ పడింది.ముఖ్యంగా కారిడార్–2 (జేబీఎస్–ఎంజీబీఎస్) మార్గంలో రైళ్ల ఫ్రీక్వెన్సీ చాలా తక్కువగా, ప్రతి 12 నిమిషాలకు ఒకటి చొప్పున నడుస్తుండటంతో సమస్య తీవ్రంగా ఉంది. ఒక రైలు మిస్ అయితే, మరో రైలు కోసం ఎక్కువసేపు వేచి చూడాల్సి వస్తోంది. ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లలో రైలు మారడానికి పట్టే సమయం కూడా దీనికి తోడవుతోంది. రైళ్ల ఆలస్యానికి తాము బాధ్యులం కానప్పుడు, ఆ భారాన్ని తమపై మోపడం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

# జాన్వీ అవకాశం కోసం యాచించని ఒకే ఒక్కడు!



ఆ పాత్రకి సెట్ అవుతారనుకుంటే? కాల్ చేసి ఆడిషన్కి పిలవడం వంటివి జరుగుతుటాయి. అడిగితేగానీ అమ్మైనా పెట్టదంటారు. అలాంటింది ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందో తెలిసిందే. బ్యాక్ గ్రౌండ్ ఉన్నా అది కొంతవరకే పరిమితం. ఆతర్వాత ట్యాలెంట్ తోనే పైకి రావాలి. అవకాశాలు అందుకోగలగాలి. ఈ క్రమంలో రకరకాల దర్శక, నిర్మాతల్ని, యాడ్ ఏజన్సీలను కలవడం అవకాశాలు అడగడం జరుతుంది. ఆ పాత్రకి సెట్ అవుతారనుకుంటే? కాల్ చేసి ఆడిషన్కి పిలవడం వంటివి జరుగుతుటాయి. – బ్యాన్ నెట్‌ఫ్లిక్స్.. మెగా ఫ్యాన్స్ బిగ్ షాక్ స్టార్ డమ్ వచ్చే వరకూ ఏ నటి అయినా ఇది చేయక తప్పదు. స్టార్ కిడ్స్ కి సైతం ఇలాంటివి తప్పవు. ఇక జాన్వీ కపూర్ బాలీవుడ్ కి స్టార్ కిడ్ గా లాంచ్ అయిన సంగతి తెలిసిందే. మామ్ శ్రీదేవి ఒకప్పటి స్టార్ హీరోయన్..డాడ్ బోనీ కపూర్ పెద్ద నిర్మాత. అందుకే కరణ్ జోహార్ ...జాన్విని లాంచ్ చేసే బాద్యత తీసుకున్న సంగతి తెలిసిందే. –ధడక్ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన జాన్వీ ధర్మ ప్రొడక్షన్స్ లోనే లాంచ్ అయింది. మినీ రివ్యూ: 'డెడ్‌పూల్ వుల్వరైన్' ఎలా ఉందంటే? అటుపై ఇతర బ్యానర్లలో అవకాశాలు అందుకుంటుంటుంది. ఒకవేళ అవకాశాలు రాకపోతే స్వయంగా మీరు ఏ నిర్మాతనైనా అవకాశాలు అడుగుతారా? అంటే జాన్వీ అడుగుతానని చెప్పింది. తనకు తెలిసిన ప్రతీ నిర్మాతను అవకాశం అడుగుతానంది. ఒకవేళ పరిచయం లేకపోయినా వాళ్లదగ్గరకు వెళ్లి నిర్మొహ మాటంగా అడుగుతానంది. అయితే అప్పటికి తానేంటో ప్రూవ్ చేసుకున్న తర్వాత అలాంటి వాళ్ల దగ్గరకు వెళ్తానంది. అంతవరకూ తెలియని వారిని అవకాశాలు అడగనుంది. ముఖ్యంగా డాడ్ బోనీ కపూర్ ని అయితే అస్సలు అడగనంది. ఎందుకంటే నాన్ననే అవకాశం ఇవ్వండి అని అడగడం తనకెంత మాత్రం ఇష్టం లేదుట. డాడ్ విషయంలో ఆయనే జాన్వీ ట్యాలెంట్ గుర్తించి పిలిచి అవకాశం ఇచ్చేంతవరకూ సొంత బ్యానర్లో సినిమా చేయను అంటోంది. సొంత బ్యానర్లో నాన్నని అడిగితే వెంటనే సినిమా చేస్తారు. కానీ అలా అడిగి సినిమా చేయడం ఇష్టం లేదంది. మొత్తానికి అమ్మడు సొంత బ్యానర్ విషయంలో మంచి కండీషన్ పెట్టుకునే ముందుకెళ్తుంది.

# థై స్లిట్ ఫ్రాక్‌లో కృతి సనోన్ చిల్లింగ్

కృతి సనోన్ ఓవైపు విదేశీ విహారయాత్రల పేరుతో ఆస్వాధనలో ఉంది. మరోవైపు మ్యాగజైన్ కవర్ షూట్లతోను విరుచుకుపడుతోంది కృతి సనోన్ ఓవైపు విదేశీ విహారయాత్రల పేరుతో ఆస్వాధనలో ఉంది. మరోవైపు మ్యాగజైన్ కవర్ షూట్లతోను విరుచుకుపడుతోంది. కృతి సోషల్ మీడియా ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. ఇందులో ఈ భామ లేటెస్ట్ ఫోటోషూట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. %–%ది క్లోసెట్ డైలీ%–% కవర్ పేజీ కోసం కృతి ఇచ్చిన ఫోజులు యువతరంలో గుబులు రేపుతున్నాయి. ఇందులో థై స్లిట్ ఫ్రాక్ లో ఈ భామ వెరీ స్పెషల్ గా కనిపించింది. అలాగే ఎంపిక చేసుకున్న రెడ్ హాట్ దుస్తుల్లో ఏది బెస్ట్ అని మీరు భావిస్తున్నారు? అంటూ ఫజిల్ కూడా వేసింది కృతి. దీనికి అభిమానుల నుంచి అద్భుత స్పందనలు దక్కుతున్నాయి. బ్యాన్ నెట్‌ఫ్లిక్స్.. మెగా ఫ్యాన్స్ బిగ్ షాక్ కృతి సనోన్ బాలీవుడ్ లో ఓ వెలుగు వెలుగుతున్నా కానీ తెలుగు పరిశ్రమ వరకూ దురదృష్ట నాయిక. ఇక్కడ తాను నటించిన మూడు సినిమాలు వర్కవుట్ కాలేదు. 1నేనొక్కడినే- దోచేయ్- ఆదిపురుష్ ఇవన్నీ ఫ్లాప్ సినిమాలు. ఆదిపురుష్ ఫుల్ గా బ్యాడ్ నేమ్ కూడా తెచ్చింది. అయినా కృతికి మిమీ చిత్రంలో నటనకు గాను జాతీయ ఉత్తమనటిగా అవార్డు దక్కడంతో అన్ని చెడ్డ అపశ్రుతులు తొలగిపోయాయి. 2019లో తన సినిమా లుకా చుప్పి విజయాన్ని పురస్కరించుకుని కృతి సనన్ మంచి విరామం తీసుకోవాలని నిర్ణయించుకుంది. ఆమె హాలిడే డెస్టినేషన్‌గా టర్కీలోని అంటాల్యను ఎంచుకుంది. కానీ ఇప్పటివరకూ ఈ టూర్ వీలుపడలేదు. ఇటీవల విడుదలైన క్రూ గ్రాండ్ సక్సెస్ ని ఆస్వాధించాక.. చివరికి ఇప్పటికి యాత్ర కుదిరింది. ప్రస్తుతం కృతి టర్కీలో విహారయాత్రను ఆస్వాధిస్తోంది. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఫోటోలను పరిశీలించాక ఈ విషయం అర్థమైంది. %సూశ్రీంశీ =ఘు౦% – మినీ రివ్యూ: 'డెడ్‌పూల్ వుల్వరైన్' ఎలా ఉందంటే? అయితే ఈ విహారయాత్రలో తనతో పాటే తన స్పెషల్ మ్యాన్ కూడా ఉన్నాడనేది నెటిజనుల ఆరోపణ. ప్రతి ఫోటోలో కృతి సంతోషంగా ఉంది. %–%ఎవరో స్పెషల్%–%తో %–%డేట్%–%లో ఉన్నానని కూడా గతంలో ప్రస్తావించినప్పుడు కృతి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ప్రత్యేక వ్యక్తి ఎవరనేది అభిమానులకు ఆసక్తిని కలిగించింది. అందరినీ ఆశ్చర్యపరుస్తూ కృతి తన డేట్ %–%నీరో%–% అనే అందమైన కుక్క అని వెల్లడించింది. తన పర్యటనలో నీరో తనను కలుసుకుంది. కృతి నీరోను తనలాగే సోమరి అని ముద్దుగా అభివర్ణించింది. చనీరో చఅంటల్య చటర్కీ ట్రావెల్" అనే శీర్షికతో ఒక ఫోటోని కూడా షేర్ చేసింది.



## కీర్తి సురేష్ పెళ్లి అసలెవరితో?
# ఏంటీ రూమర్లు?



అదే సమయంలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ కూడా చేసింది అమ్మడు.: హీరోహీరోయిన్ల పెళ్లికి సంబంధించి ఎన్నో రకాల వార్తలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. దీంతో వాటిపై స్పందించడానికి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించరు. కానీ అవే రూమర్లు ఎక్కువ అయితే ఒక్కోసారి స్పందిస్తుంటారు. తాజాగా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ కూడా అదే పని చేసింది. తన పెళ్లికి సంబంధించి వస్తున్న వార్తలపై రియాక్ట్ అయింది. అదే సమయంలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ కూడా చేసింది అమ్మడు. తన చిన్ననాటి ఫ్రెండ్ ను కీర్తి సురేష్ వివాహం చేసుకుంటుందని గత కొద్ది రోజులుగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. లేకుంటే ప్రముఖ కోలీవుడ్ కంపోజర్ తో ఏడడుగులు నడుస్తుందని టాక్ వినిపిస్తోంది. దీంతో తన అప్ కమింగ్ మూవీ రఘు తాత ప్రమోషన్స్ లో భాగంగా తన పెళ్లి వార్తలపై స్పందించింది. అభిమానులతో ముచ్చటిస్తూ క్లారిటీ ఇచ్చింది. విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఇష్టపడతానని తెలిపింది. బ్యాన్ నెట్‌ఫ్లిక్స్.. మెగా ఫ్యాన్స్ బిగ్ షాక్ తానెప్పుడూ రూమర్లపై స్పందించనని తెలిపింది కీర్తి సురేష్. ఏదైనా రూమర్ పై క్లారిటీ ఇస్తే చాలు.. అదే నిజమని అందరూ భావిస్తారని చెప్పింది. అయితే తన యాక్టింగ్ తోపాటు సినిమాపై విమర్శలు చేస్తే తప్పకుండా స్వీకరిస్తానని పేర్కొంది. వాటి నుంచి కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఇష్టపడతానని వెల్లడించింది. పర్సనల్ తోపాటు ఫ్యామిలీ విషయాల గురించి కామెంట్స్ చేస్తే వాటిని అసలు పట్టించుకోనని తెలిపింది కీర్తి సురేష్. వాళ్లు చేసిన కామెంట్స్ ను సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పింది. ముఖ్యంగా తన పెళ్లి వార్తల్లో నిజం లేదని తెలిపింది. కీర్తి పెళ్లి గురించి రూమర్స్ రావడం ఇదేం ఫస్ట్ టైమ్ కాదు. గతంలో చాలాసార్లు అనేక వార్తలు వైరల్ అయ్యాయి. వాటన్నింటినిపై ఆమె తల్లిదండ్రులు ఓసారి రియాక్ట్ అయ్యారు. తమ కుమార్తె వివాహం గురించి వస్తున్న రూమర్స్ నిజం కావని ఖండించారు. ఇప్పుడు కీర్తి రియాక్ట్ అయింది.– మినీ రివ్యూ: 'డెడ్‌పూల్ వుల్వరైన్' ఎలా ఉందంటే? ప్రస్తుతం కీర్తి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మరి ఇప్పటికైనా అమ్మడు పెళ్లి రూమర్లు ఆగుతాయో లేదో చూడాలి. అసలు ఎవరితో కీర్తి పెళ్లి అని నెటిజన్లు అంటున్నారు. నేను శైలజ సినిమాతో టాలీవుడ్ లోకి వచ్చిన కీర్తి సురేష్.. మహానటి మూవీతో ఓ రేంజ్ లో అలరించింది. నేషనల్ అవార్డు కూడా అందుకుంది. ఇప్పుడు తెలుగు, తమిళంలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటోంది. బాలీవుడ్ పై కూడా ఫోకస్ పెట్టింది కీర్తి సురేష్.

# ఇటలీలో.. హ్యాపీగా.. జాలీగా..!



మొన్నటిదాకా జెట్ స్పీడ్‌లో సౌత్ సినిమాల్లో నటిస్తూ సత్తా చాటిన పూజా హెగ్దే స్టార్ సినిమా అంటే చాలు ఆమె ఫస్ట్ ఆప్షన్ అనేలా ఛాన్సులు అందుకుంది. అయితే ఎప్పుడు ఒకే ఫాం కొనసాగించడం ఎవరి వల్లా కాదు అలానే పూజా బేబీ కూడా మొన్నటిదాకా తెలుగు, తమిళ సినిమాల్లో వరుస క్రేజీ సినిమాలు చేసి ఈమధ్య కాస్త స్లో అయ్యింది. ప్రభాస్ తో రాధే శ్యాం, చరణ్ తో ఆచార్య ఈ రెండు సినిమాల ఫలితాలు అమ్మడికి బ్లాక్ మార్క్ పడేలా చేశాయి. అయితే ఈ సినిమాల ఫలితాలు అమ్మడి వల్ల మారలేదు కానీ వాటి ఫెయిల్యూర్ మాత్రం పూజా మీద గట్టిగానే పడింది. బ్యాన్ నెట్‌ఫ్లిక్స్.. మెగా ఫ్యాన్స్ బిగ్ షాక్ ఇక మహేష్ గుంటూరు కారంలో హీరోయిన్ గా ఒక షెడ్యూల్ అయిపోయాక సినిమా నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత తెలుగులో ఒక్క ఆఫర్ కూడా అందుకోలేదు. ఈలోగా హిందీ లో రెండు సినిమాలు చేసిన పూజా హెగ్దే ప్రస్తుతం అక్కడ షాహిద్ కపూర్ తో దేవ సినిమాలో నటిస్తుంది. ఐతే పూజా బేబీ ఈమధ్యనే సూర్య 44 సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. కార్తీక్ సుబ్బరాజు డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కుతుంది. ప్రస్తుతం సౌత్ నుంచి అదొక్కటే ఆఫర్ కాగా దానిలో తన టాలెంట్ చూపించాలని అనుకుంటుంది అమ్మడు. ఇదిలా ఉంటే ప్రజెంట్ అమ్మడు ఫ్రీ టైం ని ఫుల్ గా ఎంజాయ్ చేస్తుంది. విహార యాత్రలు చేస్తూ ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని అలరిస్తుంది. పూజా బేబ్ ప్రెజెంట్ ఇటలీలో ఉంది. అక్కడ దిగిన ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేస్తూ ఫ్యాన్స్ ని ఇంప్రెస్ చేస్తుంది అమ్మడు. – మినీ రివ్యూ: 'డెడ్‌పూల్ వుల్వరైన్' ఎలా ఉందంటే? ఇటలీ ట్రిప్ లో హ్యాపీగా జాలీగా అమ్మడు ఎంజాయ్ చేస్తుంది. అక్కడ ఐస్ క్రీం.. పిజ్జా ఇలా ఫుడ్ అంతా తింటూ ఆ టెస్ట్ ఆస్వాదిస్తుంది. పూజా ఇటలీ నుంచి పోస్ట్ చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. తెలుగులో రీసెంట్ గా నాగ చైతన్యతో జత కట్టే ఛాన్స్ అందుకుందని టాక్. ఐతే అది అఫీషియల్ గా మాత్రం చెప్పలేదు. పూజా హెగ్దే తిరిగి తెలుగు సినిమాల్లో నటించాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు. టాలీవుడ్ లో ఒక్క ఛాన్స్ వస్తే మాత్రం ఈసారి తన గ్లామర్ తో రెచ్చిపోవాలని అనుకుంటుంది పూజా హెగ్దే.

# చీరలో మెరిసిపోతున్న అందాల మీనాక్షి



మీనాక్షి చౌదరి కెరీర్ విషయానికి వస్తే, ఆమె ఇటీవలే పలు చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. % మీనాక్షి చౌదరి తన తాజా ఫోటోషూట్ లో అందరిని ఆకట్టుకునేలా కనిపించారు. ఆమె ధరించిన తెల్ల చీరలో చూడచక్కని అందంతో మెరిసిపోతున్నారు. ఈ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, అంటూ క్యాప్షన్ ఇచ్చారు. టాలీవుడ్ లో తన గ్లామర్ మరియు స్టైలిష్ లుక్స్ తో మెప్పిస్తున్న ఈ బ్యూటీ, తన ట్రెడిషనల్ లుక్ లో కూడా అంతే ఆకర్షణీయంగా ఉంటుందని మరోసారి రుజువు చేశారు. మీనాక్షి చౌదరి కెరీర్ విషయానికి వస్తే, ఆమె ఇటీవలే పలు చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అక్కినేని సుశాంత్ సరసన 'ఇచ్చట వాహనములు నిలపరాదు' చిత్రం ద్వారా తెరపై అడుగుపెట్టిన ఈ అందాల రాశి, ఆ తరువాత రవితేజతో 'ఖిలాడి' లో నటించి తన గ్లామర్ షోతో అందరినీ మెప్పించారు. కానీ, ఆ సినిమా ఆశించినంత హిట్ అవ్వకపోయినా, మీనాక్షికి ప్రేక్షకులలో మంచి గుర్తింపు తీసుకొచ్చింది. %సూశ్రీంశీ =ఘు౦% – ఫ్లాపిచ్చి డబ్బు వృధా చేసాడు.. రాళ్లతో కొట్టండి ఆమె నటించిన 'హిట్ 2' చిత్రం మంచి విజయాన్ని సాధించడంతో ఆమెకు మంచి అవకాశాలు వచ్చాయి. గ్లామర్ పాత్రల్లోనే కాకుండా నటనకు కూడా స్కోప్ ఉన్న పాత్రల్లో ఆమె మెరవడం ఆమెకు మరింత మంచి పేరును తీసుకొచ్చింది. మహేష్ బాబు 'గుంటూరు కారం', విజయ్ 'ది గోట్' వంటి చిత్రాల్లో నటించింది. ఇక ఆమె రీసెంట్ గా నటించిన 'లక్కీ భాస్కర్' చిత్రంలో కూడా నటిస్తున్నారు. దీపావళి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రం, ఆమెకు మంచి హిట్ అందించే అవకాశం కల్పిస్తుందని అందరూ భావిస్తున్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్‌తో 'మెకానిక్ రాకీ' లోనూ, మెగా హీరో వరుణ్ తేజ్ సరసన 'మట్కా' చిత్రంలోనూ నటిస్తున్నారు. వీటితో పాటు, విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న మరో చిత్రంలోనూ మీనాక్షి నటిస్తున్నారు. %సూశ్రీంశీ =ఘు౦% – కాస్మెటిక్ సర్జరీలపై కృతి సనోన్ అభిప్రాయమిదీ మీనాక్షి చౌదరి ఇంత వరకూ తాను చేసిన సినిమాల్లో నటనతో మాత్రమే కాకుండా తన గ్లామర్, స్టైల్, ప్రత్యేకతతో ప్రేక్షకుల మనసులను దోచుకున్నారు. ప్రస్తుతం ఆమె తన కెరీర్ లో మంచి స్థాయికి చేరుకోవాలని, వరుసగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.